
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 09, డిసెంబర్ 2025 16 పేజీలు



## విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలి

**కలెక్టర్ ఎం హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 9, 10తేదీల్లో నిర్వహించే రెండవ విడత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను

2వ పేజీలో..

# ప్రలోభాల పర్వం


**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల నగరా మోగినప్పటి నుంచి ప్రారంభమైన ప్రచార జోరు ఇప్పుడు తారాస్థాయికి చేరింది. ఓటర్లను ప్రభావితం చేయడానికి అభ్యర్థుల నుంచి వస్తున్న హామీలు, ప్రలోభాల లావాదేవీలు, ప్రత్యర్థులను చెక్కుచెదరనివ్వకుండా తెర చాటున జరుగుతున్న వ్యూహాలు ఎన్నికల వేడిని మరింత పెంచాయి. రేపటి సాయంత్రంతో తొలి విడత ప్రచారం అధికారికంగా ముగియనుండటంతో, చివరి నిమిషాల్లో అభ్యర్థుల పరుగులు మరింత వేగమెత్తాయి.



2 లో..

## రేపటి సాయంత్రంతో ముగియనున్న తొలి ప్రచారం

- గుర్తుల గుబులు
- వ్యూహాలన్నీ ఫోన్లల్లోనే
- ఫలించని ఆఖరి ప్రయత్నాలు
- బరిలోనే నిలిచిన అభ్యర్థులు
- రేపు సాయంత్రం తేలనున్న తుది విడత అభ్యర్థుల లెక్క
- తొలి పోరుకు సర్వం సిద్ధం
- ఎల్లుండే తొలి విడత పోలింగ్
- 137 సర్పంచి స్థానాలకు, 1040 వార్డు స్థానాలకు పోలింగ్
- ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులు




# ఆశావహులకు చేజారిన అవకాశం



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) వివిధ పార్టీల్లో ఆశావాహులు అనుకున్న పదవికి పోటీ చేసే అవకాశం రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. పార్టీల్లో క్రియాశీలకంగా పని చేస్తూ సంవత్సరాల తరబడి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నప్పటికీ ఎన్నికలు వచ్చే సమయానికి అనుకున్న పదవి చేజిక్కించుకునేందుకు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. రిజర్వేషన్లు తమకు కలిసి రాలేదని పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలలో ఎంతోమంది సర్పంచిగా పోటీ చేయాలని ఆశించారు. చివరికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో వార్డు సభ్యులుగా బరిలోకి దిగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వార్డు సభ్యుడుగా గెలిస్తే ఉపసర్పంచి కావచ్చని ఆశతో వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు నల్గొండ

- కలిసి రాని రిజర్వేషన్లు
- వార్డు సభ్యులుగా బరిలో నిలిచిన వైనం
- ప్రచారంలో కొత్త పుంతలు
- స్థానిక పరిస్థితుల కనుగుణంగా పొత్తులు
- పోటా పోటీగా ప్రచారం
- నేడు మొదటి విడత ప్రచారానికి తెర

2 లో..



2 లో..

### గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను

# జాగ్రత్తగా నిర్వహించాలి

**డిఆర్‌సి కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ/ కేతపల్లి ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని డి ఆర్ సి కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. డిసెంబర్ 8 సోమవారం ఆమె కేతేపల్లి మండల కేంద్రంలోని పీ పాల్ పాఠశాల లో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ సామాగ్రిని, పోలింగ్ బాక్సులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతతో

## ప్రలోభాల పర్వం

### గుర్తుల గుబులు...

సర్పంచ్ , వార్డు సభ్యుల స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థుల్లో గుర్తుల గుబులు స్పష్టంగా కనిపిస్తోంది. పోటీదారులకు కేటాయించిన గుర్తులు గ్రామాల్లో నానా రకాల చర్చలకు దారి తీస్తున్నాయి. ఒకే పోలికతో ఉండే పలు గుర్తులు ఓటర్లను తికమక చేసే అవకాశం ఉందనే అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో మొదటి స్థానంలో ఉంగరం, రెండో స్థానంలో కత్తెర గుర్తులు ఉన్నాయి .మూడో స్థానంలో బ్యాటు ,ఆరో స్థానంలో టీవీ రిమోట్ ,ఏడవ స్థానంలో టూత్ పేస్టు ,ఎనిమిదో స్థానంలో సాసర్ ,పలక ,బ్లాక్ బోర్డ్ ,బిస్కెట్, మంచం వంటి గుర్తులు ఒకేలా ఉండడంతో ఓటర్లు ఇబ్బంది పడే అవకాశాలు సైతం లేకపోలేదు. దువ్వెన ,అరటిపండు గుర్తులు కూడా ఒకేలా ఉన్నాయి .దీంతో అభ్యర్థులకు గుర్తులు గుబులు పుట్టిస్తున్నాయి .ఓటర్ల మన్ననలు పొందేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి.ముఖ్యంగా చదువుకున్నవారితో పాటు అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో గుర్తుల ప్రభావం ఓటింగ్ ధోరణిని నిర్ణయిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫోన్లలోనే వ్యూహాలు...

ఇటీవల గ్రామస్థాయికి చేరిన స్మార్ట్‌ఫోన్ విస్తరణ ఎన్నికల ప్రచారాన్ని కూడా మారుస్తోంది.అభ్యర్థుల బృందాలు గతం మాదిరిగా ఇంటింటికీ వెళ్తున్నా, అసలు వ్యూహాలన్నీ ఫోన్లపైనే నడుస్తున్నాయి.వాట్సాప్ గ్రూపులు, లైవ్ వీడియోలు, చిన్న వీడియో సందేశాలు, వాయిస్ నోట్స్ ఇవన్నీ ఓటర్లను ఆకర్షించే ఆయుధాలుగా మారాయి.కొన్ని గ్రామాల్లో ఓటర్లను చీల్చే కార్యక్రమాలు, వ్యతిరేకులపై ప్రచారం, వర్గాల ప్రభావం ద్వారా నడుస్తున్నట్టు నిఘా బృందాలు గుర్తించాయి.

### ఫలించని ఆఖరి ప్రయత్నాలు ..

చివరి గంటల్లో ప్రభావవంతులైన వ్యక్తులను కలుపుకోవడానికి కొన్ని వర్గాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడంతో, అభ్యర్థులు ప్రత్యామ్నాయ వ్యూహాలకు మొగ్గు చూపుతున్న దృశ్యం కనిపిస్తోంది.ఓటర్లను సమీకరించడానికి జరుపుతున్న రహస్య సమావేశాలు, వాహనాల్లో జరిగే చర్చలు, గ్రామాల వెలుపల జరిగే పంచాయతీలు, ఇవన్నీ ఎన్నికల రంగంలో తీవ్ర పోటీని ప్రతిబింబిస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో చోటుచేసుకున్న గ్రూపు రాజకీయాలు పోటీని మరింత ఘర్షణాత్మకంగా మార్చాయి. ఇదిలా ఉంటే ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు కేటాయించిన గ్రామపంచాయతీల్లో రాజకీయ చక్రం తిప్పేందుకు ఇతర సామాజిక వర్గాలకు సంబంధించిన వ్యక్తులు తమ స్థాయి హోదాలను తగ్గించుకొని గ్రామంలో ఏదో ఒక వార్డు నుంచి వార్డు సభ్యునిగా ఎన్నికై ఉప సర్పంచ్ గా చలామణి అయ్యేలా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణ సైతం లేకపోలేదు. ఇదే విషయాన్ని ఆలస్యంగా నైనా గమనించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలు సదరు వర్గాలకు చెందిన వ్యక్తులను వార్డు స్థానాల్లో ఓటమి గురి చేసేందుకు పార్టీల తారతమ్యం లేకుండా పావులు కదుపుతున్న ఘటనలు జిల్లాలో లేకపోలేదు.

### రేపు సాయంత్రం లోగా తుది విడత అభ్యర్థుల జాబితా...

మలి విడత, నామినేషన్ల స్క్రూటినీ పూర్తయిన తర్వాత తొలి విడతకు సంబంధించిన అభ్యర్థుల తుది ఇప్పటికే జాబితా విడుదలైంది.కొన్ని పంచాయతీల్లో ఏకగ్రీవం ఆశించిన వర్గాలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. తోడివిడిత సర్పంచ్ ఎన్నికలు పోటీపడుతూ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఉపసంహరణ చేసుకోవడానికి మంగళవారం సాయంత్రం వరకు గడువు ఉంది. ఉప సంహరణ గడువు ముగిసిన తర్వాత అభ్యర్థుల వివరాలను ప్రకటించడంతోపాటు వారికి సంబంధించిన గుర్తులును ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు

### తొలి పోరుకు సిద్ధం..

ఎల్లుండే తొలి విడత పోలింగ్ జరగనుండటంతో, అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.137 సర్పంచ్ స్థానాలు, 1040 వార్డు సభ్యుల స్థానాల కోసం పౌరులు తమ ఓటు హక్కు వినియోగించనున్నారు.ఎందుకు సంబంధించిన సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలింపు కొనసాగుతోంది.సిబ్బంది నియామకాలపై మైక్రో ప్లానింగ్ పూర్తయ్యింది.పోలీస్ అధికారులు శాంతి భద్రతల పర్యవేక్షణ పెంచారు.సరిహద్దు మండలాల్లో వాహన తనిఖీలు, క్యాష్ ఫ్లో కంట్రోల్ చర్యలు చేపట్టారుఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులు..గ్రామాల వారీగా , పోలింగ్ స్టేషన్ల సిద్ధత, సర్వేజన సేవక బృందాల కదలికలు. రాత్రివేళల వరకూ ప్రత్యేక బృందాలు పర్యటిస్తుండగా,ఎన్నికల పరిశీలకులు స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ,ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.మొత్తం మీద.. రేపటి సాయంత్రంతో ప్రచారం ముగిశాక, గ్రామాలు నిశ్శబ్దంలోకి వెళ్లినా, అంతర్గతంగా మాత్రం రాజకీయ ఉత్కంఠ ఇంకా కొనసాగనుంది.ఫలితాలకు ముందే గ్రామ రాజకీయాలు వేడెక్కుతున్న దృష్ట్యా,తొలి విడత పోలింగ్‌రైతులు, మహిళలు, యువత భారీగా పాల్గొనే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

---

## ఆశావాహులకు చేజారిన అవకాశం

(మొదటి పేజీ తరువాయి..)

వివిధ పార్టీల్లో ఆశావాహులు అనుకున్న పదవికి పోటీ చేసే అవకాశం రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. పార్టీల్లో క్రియాశీలకంగా పని చేస్తూ సంవత్సరాల తరబడి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నప్పటికీ ఎన్నికలు వచ్చే సమయానికి అనుకున్న పదవి చేజిక్కించుకునేందుకు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. రిజర్వేషన్లు తమకు కలిసి రాలేదని పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలలో ఎంతోమంది సర్పంచిగా పోటీ చేయాలని ఆశించారు. చివరికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో వార్డు సభ్యులుగా బరిలోకి దిగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వార్డు సభ్యుడుగా గెలిస్తే ఉపసర్పంచి కావచ్చుని ఆశతో వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో వివిధ పార్టీలలోని పలువురు నాయకులు వార్డు సభ్యులుగా పోటీ చేస్తుండగా మరికొందరు పోటీ చేయకుండానే ఉండిపోయారు. సర్పంచ్ గా పోటీ చేయాలని ఆశించినప్పటికీ రిజర్వేషన్లు కలిసి రాలేదు. ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇక గ్రామాల్లో వివిధ పార్టీల మధ్య పొత్తులు విచిత్రంగా ఉన్నాయి. స్థానిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పొత్తులు పెట్టుకుంటున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పార్టీలు ఎలా ఉన్నప్పటికీ గ్రామస్థాయిలో మాత్రం పార్టీ రహితంగా ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక రాజకీయాలకు అనుగుణంగా పొత్తులు పెట్టుకొని అభ్యర్థులు ప్రచార రంగంలోకి దిగారు. అభ్యర్థులకు మధ్య చూస్తున్న పొత్తులు విచిత్రం అనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల ఒకే పార్టీ నుండి ఇద్దరు ముగ్గురు పోటీలో నిలిచారు. వారిని ఎంత బుజ్జగించినప్పటికీ ఫలితం లేకపోవడంతో పార్టీ నాయకత్వం వదిలేసింది. పార్టీలు చూడకుండా అభ్యర్థులను చూసి మద్దతిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి పలుచోట్ల ఒకే అభ్యర్థిని బలపరచటం గమనించదగ్గ విషయం. మరి కొన్ని చోట్ల కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను బలపరిచి ప్రచారం చేస్తున్నారు. మరి కొన్నిచోట్ల బిజెపి, భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేస్తూ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, తుంగతుర్తి, ఆత్మకూర్ ఎస్, జాజిరెడ్డిగూడెం, తదితర మండలాలలోని పలు గ్రామాలలో పొత్తులు పార్టీల మధ్య చిత్రంగా ఉన్నాయి. కొన్నిచోట్ల మాత్రం కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి పార్టీల అభ్యర్థులు ఒంటరిగానే పోటీ చేస్తూ డీ అంటే డీ అంటున్నారు. పార్టీలు బలంగా ఉన్నచోట సత్తా చాటేందుకు అన్ని రకాల వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పొత్తులకు కత్తులు దూసుకున్నారు పార్టీలు గ్రామస్థాయిలో కలిసి పనిచేయడం చూసేవారు ఆశ్చర్యపోతున్నారు. రాజకీయాలలో ఎవరు శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరనేది గ్రామపంచాయతీ ఎన్నికలు రుజువు చేస్తున్నాయి. అదేవిధంగా గరిడేపల్లి, మఠంపల్లి, మునగాల, కోదాడ, మోతే మండలాలలో కూడా పలుచోట్ల పొత్తులు విచిత్రంగానే ఉన్నాయి. గెలిచేందుకు అనుకూల వాతావరణాన్ని కల్పించుకునేలా అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో రెండవ విడతలో 8 మండలాల్లో 181 గ్రామపంచాయతీలలో 23 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 158 పంచాయతీలలో 473 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇది ఇలా ఉండగా పలు గ్రామాలలో అసలు అభ్యర్థి ఎవరో రెబల్ ఎవరో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకే పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు ప్రచారం చేస్తుండడంతో ఓటర్లు అయోమయంలో పడుతున్నారు. నడిగూడెం మండలం సిరిపురంలో అధికార పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. మునగాల మండలం ముకుందాపురం లో కూడా ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. కోదాడ, చిలుకూరు మండలాలలోని పలు గ్రామాలలో అధికార పార్టీ నుండి ఇరువురు అభ్యర్థులు ప్రచారం చేస్తున్న పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గుర్తులు ప్రజలకు గుర్తుండేలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఉంగరము, బ్యాట్, గ్యాస్ పొయ్యి, బంతి, కత్తెర, జగ్గు, గౌను తదితర గుర్తులను కేటాయించారు. సదరు గుర్తులతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మొదటి విడత ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం తో ముగుస్తుంది. ఈనెల 11న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. రెండో విడత ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది. ఇప్పటికే నల్గొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలో సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో మొదటి విడత అభ్యర్థుల ప్రచారం విస్తృతంగా చేశారు. నేటి సాయంత్రానికి ప్రచారానికి తెరపడనుంది. ఒక్కొక్క గ్రామంలో రెండు మూడు పర్యాయాలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

---

## గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వర్తించాల్సిన ప్రక్రియ అని, పోలింగ్ సిబ్బందికి కావాల్సిన సామాగ్రిని సరైన సమయానికి, సరైన ప్రోటోకాల్ ప్రకారం అందించాలని, ప్రతి కిట్ ను చెక్ లిస్ట్ తో సరిపోల్చి చూసుకొని పంపిణీ చేయాలన్నారు.పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సమయంలో సైతం ఇదే విధంగా అన్ని క్షున్నంగా పరిశీలించి తీసుకోవాలని, రికార్డింగ్, ధ్రువీకరణ పనులు కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే సెంటర్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, త్రాగునీరు, ర్యాంపులు, వీల్ చైర్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్, మెటీరియల్ ను పరిశీలించారు. జడ్పీ సీఈవో శ్రీనివాసరావు,జిల్లా పంచాయత అధికారి వెంకటయ్య,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , కేతపల్లి తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి .శ్రీనివాసులు కలెక్టర్ వెంట ఉన్నారు

## విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)



తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ౨ండవ విడత పోలింగ్ జరుగనున్న భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సిన వివిధ విభాగాల సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఆర్వోలు ,ఏ ఆర్వోలు ,పీఓలు, ఓపీఓలు,జోనల్ అధికారులు,పోలీసు సిబ్బంది,ఇతర ఎన్నికల విధులకు నియోజకవర్గాల వారీగా కేటాయించిన ప్రభుత్వ సిబ్బంది డిసెంబర్ 9,20 తేదీల్లోతమ ఓటు ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలని,అక్కడ ఫారం-14 (పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు) నింపి ఎన్నికల అధికారికి సమర్పించాలన్నా రు.ఫారం-14కు ఎంప్లాయి ఐడీ కార్డు జిరాక్స్ ,ఎలక్షన్ ఆర్డర్ కాపీ ను తప్పనిసరిగా జత చేయాలన్నారు.అర్హత గల ప్రతి ఉద్యోగి తమ రాజ్యాంగబద్ధమైన హక్కు అయిన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించాలని కలెక్టర్ సూచించారు.అలాగే, రెండవ విడత ఎన్నికలు జరిగే ఈ ఐదు మండలాల్లోని ఎంపీడీవోలు నమూనా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసుకుని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.

# నలుగురు నిందితులు అరెస్ట్

### 12 లక్షల రూపాయల నగదు, 5 నకిలీ బిస్కెట్లు,స్వాధీనం. జిల్లా ఎస్పీ కే. నరసింహ .,

సూర్యాపేట, డిసెంబర్08, ప్రభాతవార్త: ఎవరైనా తక్కువ ధరకు బంగారం ఇస్తానంటే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో నలుగురు నిందితుల ను అరెస్ట్ చేసి ,12 లక్షల రూపాయల నగదు,5 నకిలీ బిస్కెట్లు,స్వాధీనం చేసుకున్న కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తక్కువ ధరకు బంగారం వస్తుందంటే ఎవరూ నమ్మద్దన్నారు. ఈనెల హనుమకొండ కు చెందిన సూర్యనేని వెంకటేశ్వర రావు అనే వ్యక్తి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో నకిలీ బంగారంకు సంబంధించి మోసపోయినట్లు నిందితుడు నాగేశ్వరరావు, నాలుగోవ నిందితుడు నరేష్, ఏడవ నిందితుడు అదినారాయణ, మూడవ నిందితుడు శ్రీనివాసరావు కు నిందితులు కొంతమంది కలిసి నకిలీ బంగారం అంటగట్టి 12 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు . దీనిపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. సూర్యాపేట రూరల్ పోలీసులు బాలెంల గ్రామ శివారు ఖమ్మం జాతీయరహదారి పై ఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కారులో, చుట్టుప్రక్కల ప్రాంతంలో అనుమానాస్పదంగా కనబడగా పోలీసులు వారిని గుర్తించగా కారులో ఉన్న నలుగురు వ్యక్తుల ను పట్టుకున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లాహుజూర్ నగర్ కు చెందిన ఇర్రి నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా, పల్నాడు జిల్లాకు చెందిన మేడి ఆదినారాయణ, యోగి రెడ్డి, పిట్ట నాగిరెడ్డి గా గుర్తించామన్నారు.గత నెల 25వ తేదీన ఇర్రి



నరేష్ కు సుధాకర్ అనే వ్యక్తి ఫోన్ చేసి తనకు తెలిసిన నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద బంగారం ఉందనీ ఆ బంగారంనన్నీ తక్కువ ధరకు అమ్ముతాడనీ ఆ బంగారాన్ని మనం రూ.90 వేల కు అమ్మి పెడితే కమిషన్ ఇస్తాడు అని చెప్పగా ఒప్పుకుని బంగారం చూడాలని నరేష్ తెలపగా 27వ తేదీన సూర్యాపేట పట్టణంలో హైటెక్ బస్టాండ్ వద్ద ఇర్రి నరేష్, సుధాకర్ లు కలవడం జరిగిందన్నారు. సుధాకర్ వెంట మరి కొంత మంది శ్రీనివాసరావు, చంద్ర ఆదినారాయణ వచ్చారనీ తెలిపారు.వీరు అందరూ కలిసి బాలెంల గ్రామ శివారులో అరుణ టిఫిన్ సెంటర్ వెనుక ఇంట్లో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు రాజారం అనే మొదటి నిందితుడి ఇంటికి వెళ్లరాని అప్పుడు ఇంట్లో నాగేశ్వరరావు, అతని తమ్ముడు బాల ఇద్దరు ఉన్నారనీ వారి వద్ద ఉన్న నకిలీ బంగారం బిల్లలు చూయించి ఒక్కొక్కటి 20 గ్రాములు ఉన్నవనీ వీటిని అమ్మి పెడితే 10 కమిషన్ ఇస్తామని నరేష్ కు తెలిపారన్నారు. సులభంగా డబ్బులు వస్తాయని ఉద్దేశంతో నరేష్ బంగారం అమ్ముటకు ఒప్పుకుని కన్నయ్య అనే ఆటో డ్రైవర్ ను వారికి పరిచయం చేసి బంగారం తక్కువకు ధరకు ఉందని దానికి బిల్లలు ఉండవని తెలిపారన్నారు.నరేష్ కు ఇది నకిలీ బంగారం అని తెలిసినప్పటికీ కన్నయ్యకు అసలు బంగారం అని తెలిపి 90 వేలకు అమ్మితే మనకు 10 శాతం కమిషన్ వస్తుందని,కన్నయ్య అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో ప్రయాణిస్తున్న హనుమకొండకు చెందిన వెంకటేశ్వరరావు, లీలా అనే వారికి తక్కువ ధరకు అనగా తులం 90 వేల రూపాయలకు వస్తుందని చెప్పగా నమ్మిన వెంకటేశ్వరరావు బంగారం తీసుకోవడానికి ఒప్పుకున్నాడని తెలిపారు. ఈనెల 6వ తేదీన మూడు గంటల సమయంలో వెంకటేశ్వరరావు, లీలా ను తీసుకొని మూడు గంటల సమయంలో సెవెన్ హోటల్ వద్దకు రాగా అక్కడ ఉన్న సుధాకర్, ఆదినారాయణ, శ్రీనివాసరావు, యోగా రెడ్డి, నాగిరెడ్డి, చంద్ర లు వెంకటేశ్వరరావు వద్ద ఉన్న ఐదు లక్షలు, మామిడి లీల వద్ద ఉన్న ఏడు లక్షల రూపాయలు మొత్తం 12 లక్షల రూపాయలు చూసి వారిని బాలెంల గ్రామంలో గల నాగేశ్వరరావు ఇంటికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.10 బంగారం బిళ్ళలు కొనడానికి అంగీకరించి వారి వద్ద ఉన్న డబ్బు 12 లక్షల రూపాయలు తీసుకొని వారికి ఐదు బిల్లలు ఇవ్వడం జరిగిందన్నారు.మిగతా డబ్బు చెల్లించిన తర్వాత ఐదు బిళ్ళలు ఇవ్వడానికి ఒప్పుకున్నారనీ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసు వారు తనిఖీలు నిర్వహిస్తారు దొరికిపోతామని ఉద్దేశంతో డబ్బును ఇర్రి నరేష్ వద్ద ఉంచాలని నాగేశ్వరరావు చెప్పినాడనీ, 8వ తేదీన నాగేశ్వరరావు నరేష్ కు ఫోన్ చేసి డబ్బులు తీసుకొని బాలెంల పై ఓవర్ బ్రిడ్జి వద్దకు రమ్మని చెప్పడం జరిగిందనీ, వెంకటేశ్వర రావు వాళ్ల మిగిలిన డబ్బు తీసుకువస్తే మిగిలిన 5 బిల్లలు ఇస్తామనీ, డబ్బు తీసుకొని రమ్మని చెప్పగా నరేష్ కన్నయ్యకు అదే విషయం చెప్పగా కన్నయ్య, వెంకటేశ్వరరావు, రవి కారులో బాలెంల పై ఓవర్ బ్రిడ్జి వద్దకు వచ్చిరనీ తెలిపారన్నారు. దీనిపై సమాచారం తెలుసుకున్న పోలీస్ వారు వారిని పట్టుబడి చేయడం జరిగిందనీ,వారు వద్ద12 లక్షల రూపాయల నగదు,5 నకిలీ బిస్కెట్లు,స్వాధీనం. చేసి, వారిని రిమాండ్ కి తరలించినట్లు ఆయన తెలిపారు. నకిలీ బంగ్భార కేసు ఛేదించిన సి ఐ జి.రాజశేఖర్, సూర్యాపేట రూరల్ , .ఎస్ ఐ బాలు నాయక్, రూరల్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ .సుధర్శన్, కానిస్టేబుల్స్ జీ.చైతన్య, పి.ఉమామహేశ్వర్, హోమ్ గార్డ్ సాయి శంకర్ లను ఎస్పీ అభినందించారు.

# ఊరొచ్చి ఓటేయన్నా..వలస ఓటర్ల పై అభ్యర్థుల ఫోకస్

.ఏన్కూరు,డిసెంబర్ 08, ప్రభాత వార్త :స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి పోటీ చేయాలని.. నిర్ణయించుకున్న అభ్యర్థులు మొదటి నుంచి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తు న్నారు.నామినేషన్ ఉపసంహరణ అనంతరం అభ్యర్థులు వలస ఓటర్లపై ఫో కస్ పెట్టారు.ఇతర ప్రాంతాలలో ఉంటున్న ఓటర్ల పోలింగ్ రోజుకు రప్పించే దుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.గ్రామాలలో ఎక్కడ చూసినా పం చాయతీ ఎన్నికల సందడే..ఈసారి ఎన్నికలలో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది..సాం ప్రదాయ పద్ధతులతో అటు ఆధునిక సాంకేతికతను(మొబైల్ ఫోన్లు..వాట్సప్)అభ్యర్థులు తమ ప్రచారానికి ప్రధాని వేదికగా మార్చుకున్నారు..ముఖ్యం గా ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లను ప్రసన్నం చే సుకునేందుకు అభ్యర్థులు..వారి బృందాలు చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరం గా మారాయి.అన్నా తప్పక రావాలి..అక్కా నీ ఓటు చాలా ముఖ్యం..అంటూ అభ్యర్థులు స్వయంగా లేదా..తమ ప్రతినిధుల ద్వారా వలస ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు.ఏళ్ల తరబడి పలకరించని బంధుత్వాలను..పాత పరిచయాలను గుర్తుచేస్తూ ఆప్యాయంగా పలకరిస్తున్నారు.మీరు గ్రామానికి వచ్చి ఓటు వేసి పోవాలని అభ్యర్థిస్తున్నారు. ఇందులో ఆర్థిక పరమైన హామీలు కూడా జోడు అవుతున్నాయి.మీ బస్సు చార్జీలు..ఇతర ప్రయాణ ఖర్చులు అన్ని మేము చూసుకుం టాము.. అని హామీ ఇస్తున్నారు.అంతటితో ఆగకుండా..కొందరు అభ్యర్థులు తమ వాగ్దానాన్ని నెరవేరుస్తూ..ఓటర్ల ప్రయాణ ఖర్చులను..మరి కొంత అదనపు మొత్తాన్ని కూడా ఫోన్ పే..గూగుల్ పే వంటి..ఆన్ లైన్ చెల్లిం పులు ద్వారా నేరుగా పంపిస్తున్నారు. ఈ ఎన్నికలవేళ మొబైల్ ఫోన్లు అత్యంత ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.అభ్య ర్థులు వారి ఏజెంట్లకు ఫోన్ లేకుండా ఏపని కానీ పరిస్థితి నెలకొంది.

ఏ కాల్ వ చ్చినా ఎన్నికల గురించే చర్చ.ఈ క్రమంలో తాము ఆప్యాయంగా పలకరించే మాటలు..రికార్డు..అవుతాయేమోనని..పక్కవాళ్లకు వినిపిస్తారేమోనని భయ ము ఉన్న వలస ఓటర్లను బుజ్జగించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో మొబైల్ ద్వారానే అన్ని కార్యక్రమాలు చక్కదిద్దుతున్నారు.అలిగిన వారిని సైతం ఫోన్ లోనే బతిమిలాడుతున్నారు.సోషల్ మీడియానే ప్రచార అస్త్రం.. సామాజిక మాధ్యమాలలో ముఖ్యంగా వాట్సప్ గ్రూపులు ప్రచారానికి మరిం త కీలకంగా మారాయి.సర్పంచ్..వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థు లు..తాము గెలిస్తే ఏమి చేయాలనుకుంటున్నారో ముందుగానే చెబుతున్నా రు.వీటిని వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేసి ఓట్లు అడుగుతున్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తుచేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అం టున్నారు.గతంలో సర్పంచులుగా..ఎంపీటీసీలుగా..ఉపసర్పంచులుగా పని చేసిన వారు తాము చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ ఫోటోలు..వివరా లతో సహ పోస్టులు పెడుతున్నారు.ఈసారి గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తా మని వాగ్దానం చేస్తున్నారు.ఇదిలా ఉండగా..విందులు..పార్టీలు ఏర్పాటు చే సుకునేందుకు..మద్యం..భోజనం వంటి ఖర్చులకు సైతం అభ్యర్థులు ఆన్ లై న్ చెల్లింపులను ఆశ్రయిస్తున్నారు.ఒకవోట అయిదు ఆరుగురు చేరి..మాకు మందు పంపు అని కోరినా కూడా అభ్యర్థులు ఆలోచించకుండా ఆన్ లైన్ లో డబ్బులు పంపుతున్న వైనం గ్రామాలలో కనిపిస్తుంది.మొత్తం మీద గ్రామాల లోని ఓటు బ్యాంకుతోపాటు..వలస ఓటర్లను రప్పించడం.. వారిని సంతృప్తి పరచడం అనే అంశం గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపు..ఓటములను.. శాసించే కీలక అంశంగా మారిం దనే చెప్పవచ్చు.దీనికి ఆధునిక సోషల్ మీడి యా ఒక ప్రధాన సాధనంగా మారింది.




## రాజ్యలక్ష్మికి నివాళులర్పించిన మల్లి బాబుయాదవ్



కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: . కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబడిపూడి రంగయ్య సతీమణి అంబడిపూడి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం జరిగిన ఆమె దశ దినకర్మ కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రంగ య్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు కు చేసుకుని,వారి సహ ధర్మచారిణిగా కు టుంబ బాధ్యతలు నిర్వర్తించి స్వర్గస్తుల య్యారని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చే కూరాలని ప్రార్థించారు.వారి కుమారుడు సుధాకర్ రావు వారి కుటుంబానికి ప్రగా ఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,బానోత్ నరసింహ నాయక్,గుంటుపల్లి శోభన్ బాబు, పసుమర్తి రామచంద్రయ్య,మాగం వెంకటేశ్వర్లు, మల్లెల అనంతరాములు, శబరి నాథ్,బత్తుల ఉపేందర్,పల్లె వెంక టనారాయణ,షేక్ ఫతే మహమ్మద్,కొమ్మి నేని శ్రీనివాసరావు,ధనియాకుల మాధవ రావు, చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు అంబడిపూడి పకీరయ్య,జక్కంపూడి వెం కటేశ్వర్లు వల్ల మల్లయ్య,ధరావత్ లాలు, పల్లె వెంకట్రా ములు,పల్లె నాగేశ్వరరావు, పల్లంకొండ బ్రహ్మం,జాటోత్ రామా నాయ క్, అంబడిపూడి వెంకన్న, అంబడిపూడి వెంకటేశ్వర్లు,నాగండ్ల జగ్గయ్య,బి.నాగరా జు,పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదండీ..పరిస్థితి! ఆశ బారెడు..ఆస్తి మూరెడు.

ఏన్కూరు,డిసెంబర్ 08, ప్రభాత వార్త :చేతుల ఐదు పైసలు లేవు..సర్పంచ్ ఎలక్షన్ లు రానే వచ్చే..పంట ఇంటికి వ చ్చే సమయంలో చెడగొట్టిన వానతో పంట దిగుబడి తగ్గింది.ఉన్న కాస్త పం టను అమ్ముదామంటే కొనుగోలు కేంద్రాలలో..అధికారులు కొంటలే..ఎలక్షన్లో పోటీ చేద్దామంటే పైసలు కావాలి..దీంతో సర్పంచ్ గా పోటీ చేసేందుకు అభ్య ర్థులు డబ్బులు కోసం బయట అసామీల దగ్గరికి లైన్ కడుతుండ్రు..నూటికి రెండు రూపాయలు..లేదా మూడు రూపాయలు వడ్డీ అయినా సరే.. వద్దు.. పంటలు చేతికి రాగానే అమ్మగానే కట్టేస్తా అని ఒప్పందం చేసుకుంటున్నారని తెలుస్తోంది.ఆఖరికి ఇంట్లో ఉన్న బంగారం అమ్మి పోటీ చేద్దామంటే..ఇంట్లో పెండ్లాంతో లొల్లి..ఆఖరికి ఎకరం పొలం అమ్ముదామంటే కొనేవారు తుట్టికి పావు చేరు అడుగుతుండ్రు..ఇక నామినేషన్ వేసిన కొందరు మరి ఇబ్బంది పడుతున్నారు.పోటీలో ఉన్నట్లు అందరికీ తెలిస్తే..పైసలు పుట్టక..వెనక్కి త గ్గితే విలువ ఉండదని చుట్టుపక్కల వారి గోల.దీంతో రాత్రులలో నిద్ర పట్టడం లేదని పలువురు అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు.ఇలా ఉంది గ్రామాల లో పలువురు అభ్యర్థుల పరిస్థితి.

## పొంగులేటి సహకారంతో బాధిత మహిళకు 5 లక్షల ఎల్ఓసి

కారేపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగం బంజర కు చెందిన నజీమా షేక్ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఆమె వై ద్యం కోసం రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఐదు లక్షల రూపాయలు కు సంబంధించి ఎల్ఓసిని సోమవారం అందజేశారు.

బాధితురాలు బోన్ వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స కోసం స్థానిక నాయకులు షేక్ సైదులు సహకారంతో మంత్రి పొంగులేటికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఎల్ వో సి ఇప్పిచ్చినందుకుగాను బాధిత కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ 10 వరకు దరఖాస్తు చేసుకోవాలి

**మునగాల ,డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు ఉద్యోగులు ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే ఉద్యోగులు 14 ఫామ్ తో ఓటర్ గుర్తింపు కార్డు, ఆర్డర్ కాపీ తో దరఖాస్తు చేయాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవు



**మునగాల ,డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రైతు వేదికలో కలకోవ గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల్లో విభేదాలు పెంచుకోవద్దు అన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వీడియోలు ఫోటోలు పెట్టవద్దన్నారు. కలకోవ చెందిన కాంగ్రెస్ ,సిపిఎం పార్టీ ఇరుపక్షాల 87 మందిని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఐదు లక్షల వ్యక్తిగత పూచికతతో పంపినట్లు చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి వర్గ విభేదాలు రాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత ,ఎంపీడీవో రమేష్ దీన్ దయల్, ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఘర్షణలను వీడి స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ నరసింహ

**మునగాల,డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

రాజకీయ ఘర్షణలు వీడి స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం



చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని కలకోవ గ్రామంలో మునగాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల నియమ నిబంధనల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకోవ గ్రామాన్ని కల్మషం లేని కోవెలగా తీర్చిదిద్దబడాలని అన్నారు. ఘర్షణలు రాజకీయ కొట్లాటలు దాడులు ప్రతి దాడుల సంస్కృతి విడనాడి, ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు వినియోగించుకుంటూ ప్రస్తుత ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు గ్రామ ప్రజలు ఓటర్లు అధికారులకు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో రాజకీయ ఘర్షణలు కొట్లాటలో వల్ల సాధించేది ఏమీ లేదని విలువైన జీవితాన్ని చేజేతులారా నాశనం చేసుకోవద్దని సూచించారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ సంయమనం పాటిస్తూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. గ్రామ ప్రజలు విద్యార్థి యువత కలకోవ గ్రామాన్ని కల్మషం లేని కోవెల చేయాలని ఆయన కోరారు, ఈకార్యక్రమంలో కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్ పోలీస్ సిబ్బంది రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగునీరు

**నడిగూడెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

యాసంగి సీజన్ కు గాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగునీరు ఇచ్చేందుకు నిర్ణయించారు. హైదరాబాద్ జల సౌధలో జరిగిన సమగ్ర నీటి ప్రణాళిక నిర్వహణ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో సీఈ పరిధిలో ఎస్సారెస్పీ స్టేజి 2 కింద 2,14,080 ఎకరాలకు 14 టీఎంసి లు మూసి కింద 30,000 ఎకరాలకు నాలుగు టీఎంసిలు ఎత్తిపోతల పథకాలు కలుపుకొని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 2,29,961 ఎకరాలకు 22 టీఎంసీలు ఇవ్వాలని నిర్ణయించారు. సూర్యాపేట జిల్లా సిఈ పరిధిలో 4,74,041 ఎకరాలకు 40 టీఎంసీలు నీటిని విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. యాసంగి వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వరి నారులు పోశారు. కరిగట్లు చేస్తున్నారు. ఎరువులు విత్తనాలు సిద్ధం చేసుకున్నారు. ఈ నెలాఖనాటికి నాట్లు పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రభుత్వాసుపత్రికి నీటి శుద్ధి యంత్రం బహుకరణ



**మునగాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆసుపత్రికి నీటి శుద్ధి యంత్రం బహూకరించడం అభినందనీయం అని మునగాల వైద్యాధికారి రవీందర్ అన్నారు. సోమవారం బరాఖతూడెం గ్రామానికిచెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి రవి రమాదేవిల మనుమరాలు అన్వి పుట్టినరోజు ను పురస్కరించుకుని ప్యూరిఫైడ్ వాటర్ యంత్రాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, సేవలను గుర్తించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి రవి ని వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవంతి, సిబ్బంది జ్యోతి, మానస, స్వాతి, మంగమ్మ, జగ్గయ్య, నాయకులు కాలేరాజా, బోనాల శ్రీధర్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై నిఘా

**నడిగూడెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికలలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. అదనపు పోలీస్ సిబ్బందిని సమస్య ఆత్మక గ్రామాల వద్ద ఏర్పాటు చేయనున్నారు. ఒకవైపు జిల్లా స్థాయి అధికారులు మరోవైపు పోలీస్ శాఖ అధికారులు సమస్యాత్మక గ్రామాలను సందర్శిస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో 174 సమస్యాత్మక గ్రామాలను గుర్తించారు. మొదటి విడత పోలింగ్ ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూస్తున్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**మునగాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం మండల పరిధిలోని నారాయణ గూడెం, నరసింహుల గూడెం, కలకోవ గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేసినట్లు సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి దాడులు ప్రతి దాడులకు పాల్పడిన అట్టి వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు, ప్రశాంత వాతావరణంలో గ్రామీణ ప్రాంతంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గ్రామీణ ప్రాంతంలోని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు ప్రజలు కృషి చేయాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో మునగాలఎస్సై ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.




## కరాటే పోటీల్లో కిట్స్ విద్యార్థినుల ప్రతిభ..



**కోదాడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నులు సుమన్ ఫోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం లో నిర్వహించిన నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో బంగారు పతకాలను సాధించినట్లు ప్రిన్సిపల్ గాంధీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు బి. శిరీష మరియు ఎం. అంజలి బంగారు పతకాలు, జె. రవళి, పి. విజయ వెండి పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, విభాగాధిపతి రమేష్, అధ్యాపకులు అభినందించారు

## కంప చెట్లతో రాకపోకలకు ఇబ్బంది

**నడిగూడెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరగడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇరుకు రహదారులకు తోడు కంపచెట్లు గుబురుగా పెరగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని సిరిపురం, రామాపురం, ఈకే పేట, తెల్లబెల్లి, సిరిపురం, వల్లపురం, కరివిరాల, కాగిత రామచంద్రపురం గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇరుకు రహదారులు కావడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆయా గ్రామాలకు నిత్యం ఎన్నో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులు కంపచెట్లను తొలగించే విషయంలో పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వాహనాలు వెళ్లేటప్పుడు ప్రయాణికులకు కంపచెట్లు తగులుతున్నాయి. పలువురు కంపచెట్లు గీరుకపోయి గాయపడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం

**నడిగూడెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

మండలంలో వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి. 13 గ్రామాలలో అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 148 వార్డులో ఉన్నాయి. 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన వార్డులకు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 14న పోలింగ్ జరుగుతుంది. ఈనెల 12 సాయంత్రానికి ఎన్నికల ప్రచారం ముగుస్తుంది. మూడు రోజులు మాత్రమే ప్రచారానికి సమయం ఉండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఓటర్ల గృహాలకు వెళ్లి ఉదయాన్నే ప్రసన్నం చేసుకుంటున్నారు. ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. అధికార పక్షం అభ్యర్థులు మాత్రం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఆశీర్వదించాలని కోరుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయని అధికార పార్టీ అభ్యర్థులు అంటున్నారు. సిపిఎం కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నాయి. సిపిఎం బలంగా ఉన్న గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ బలంగా ఉన్న గ్రామాల్లో సిపిఎం మద్దతు ఇస్తుంది. భారత రాష్ట్ర సమితి, బిజెపి పార్టీ అభ్యర్థులు ఒంటరిగా పోటీలో ఉన్నారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నారు. తమకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరుతున్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రచారం చేస్తూ ఓట్లు వేయాలని కోరుతున్నారు. ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రచారపర్వం వేడెక్కింది.

# బుద్ధవనం సందర్శించిన దక్షిణాసియా దేశాల రాయబారులు

..బుద్ధవనం తమనెంతో ఆకట్టుకుంది.,

నాగార్జునసాగర్, ప్రభాతవార్త డిసెంబర్,8,:

తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షి ణాసియా దేశాల రాయబారులు అన్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులు మలేషియా హై కమిషనర్ ముజఫర్ షాబిన్ ముస్తఫా, నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, భూటాన్ రాయబారి మేజర్ జనరల్ వెట్ సోప్ నాంగ్వేల్, థాయిలాండ్ రాయబారి చావనార్ట్ తంగ్ సుపంత్, ఆమె కార్యదర్శి రుచీ సింగ్ సోమవారం నాడు బుద్ధ వనాని సందర్శించారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎంట్రన్స్ ప్లాజా వద్ద వారికి తెలంగాణ సాంప్రదాయ ప్రకారం కోలాటం డప్పుల నృత్యాలమధ్య స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బౌద్ధ శాలువాలతో పుష్పగుచాలతో వారిని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాయబార్ల బృందం బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద, మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. బుద్ధవనం లోని వివిధ విభాగాలను సందర్శించిన రాయబారులు మాట్లాడుతూ ఇంత పెద్ద మహాస్థూపాన్ని, దాని



చుట్టూ ఉన్న వేలాది శిల్పాలను,ఎన్ని రకాల స్థూపాల నమూనాలను శ్రీలంక బుద్ధుని శిల్పాన్ని, జాతక కథ శిల్పాలను ఒక్కచోట చూడడం గొప్ప విషయమని వారు అన్నారు.1700 సంవత్సరాల తర్వాత అమరావతి శిల్పకలకు మళ్లీ ప్రాణం పోశారని మహా స్తూపం అంతర్భాగంలోని అలంకరణ తమ ఎంతో ఆకట్టుకుందని ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అనంతరం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ టూరిజం హోటల్స్ జిఎం నాథన్, ఏ జి ఎం జంగయ్య రాయబార్ల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అటు తర్వాత సుందరంగా అలంకరించిన తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునసాగర్ జలాశయంలో విహరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు, లాంచీ యూనిట్ మేనేజర్ హరి, విజయ విహార్ మేనేజర్ కిరణ్, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య,, పెద్దవూర ఎస్సై ప్రసాద్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ వేణు, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ములుగు కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్లను కలిసిన ఆర్టీసీ వరంగల్ ఆర్.ఎం

డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:సోమవారం వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా మర్యాదపూర్వకంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్, ములుగు ఎస్పి కేకన్ సుధీర్ రామ్నాథ్ ఐపీఎస్ ని, మరియు ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి కిషన్ జాదవ్ ఐ.ఎఫ్.ఎస్ లను కలిసి మేడారం జాతరకు సంబంధించి ఆర్టీసీ చేస్తున్న ఏర్పాట్ల గురించి, నడపవలసిన బస్సుల వివరాలు, జాతర కొరకు వచ్చే సిబ్బందికి చేయవలసిన ఏర్పాట్లు మరియు జాతరకు వచ్చే ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి ఇతర శాఖల నుంచి ఆర్టీసీకి అందవలసిన సహకారం గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్ లు పూర్తిగా సహకరించి జాతర విజయవంత చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని

డిసెంబర్ 8 ప్రభాతవార్త హన్మకొండ టౌన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర సమావేశం జరిగిం ది. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రక్తదానం సహా మానవతా సేవల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చే సహాయం అమూల్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర పాలకవర్గానికి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులు నియామకాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులను త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలు మరింత బలోపేతం కావాలనిఆకాంక్షి ంచారు. సమావేశం ముగింపులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించి, నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలిపారు.కేశవ రెడ్డి, గంగేశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజన్న, కోటేశ్వరి, రాధాకృష్ణ, విజయ్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం ఆర్టీసీ ఉద్యోగి

డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:నిజాయితీకి నిలువుటద్దం ఆర్టిసి ఉద్యోగాన్ని చెప్పక తప్పదు. వివరాల్లోకి వెళితే తేదీ 06.12.2025 రోజున ఆర్టిసి వరంగల్ 1 డిపోకు చెందిన టీ.ఎస్.03 యు.సి.6939 పల్లె వెలుగు బస్సు లో సిద్దిపేట డ్యూటీ చేస్తున్న ఎం. సవిత స్టాఫ్ నెంబర్ 652595 అనే కండక్టర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో సిద్దిపేటలో బస్సు ఎక్కి సముద్రాల తర్వాత రేగొండ స్టేజీలో బస్సు దిగిన ఒక ప్రయాణికురాలు మండల రమ్య అనే ప్రయాణికురాలు తన పుస్తెలతాడు బస్సులో పోగొట్టుకొని మర్చిపోయి వెళ్ళిపోయినది. దానిని గమనించిన కండక్టర్ ఎం. సవిత ఆ బంగారు పుస్తెలతాడును నిజాయితీగా డిపోలో అప్పగించడం జరిగింది. అట్టి పుస్తెలతాడును సోమవారం తేదీ 08.12.2025 రోజున సదరు ప్రయాణికురాలకు ఆ పుస్తెలతాడు తిరిగి డిపో మేనేజర్ పుప్పాల అర్పిత చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించడం జరిగింది. దాని విలువ సుమారు 3 లక్షల 50 వేల రూపాయలు ఉంటుంది అని ప్రయాణికురాలు చెప్పి సంతోషం వ్యక్తం చేస్తూ నిజాయితీగా తన పుస్తెలతాడును డిపోలో ఇచ్చి తనకు అందించిన కండక్టర్ కి, ఆర్టీసీ డిపో మేనేజర్ కు, ఆర్టీసీ సిబ్బందికి ఆ ప్రయాణికురాలు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్ కుమార్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సూరం నారాయణ రావు, మరియు ఎర్నింగ్స్ డిసి కె. సారంగం పాల్గొన్నారు.

## మేధా కాన్సెప్ట్ హైస్కూల్లో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్

కాజిపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)

కాజిపేట్ రహమత్ నగర్ లోని మేధా కాన్సెప్ట్ స్కూల్ నిర్వహించిన బెల్ట్ పరీక్షలో 20 మంది విద్యార్థులు బెల్టులు సాధించారు. వారిని,ప్రిన్సిపల్,డైరెక్టర్,వి.మధుకర్ రెడ్డి అభినందించారు.వారిలో 10మంది విద్యార్థులు నారింజ బెల్ట్లు,10మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ సాధించారు.అన్నారు. మాస్టర్.ఐ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారింజ బెల్ట్లు,బ్రౌన్ బెల్ట్లు ప్రధానంగా మార్షల్ ఆర్ట్స్ ర్యాంకింగ్ సిస్టమ్లో తదుపరి స్థాయిలను సూచిస్తాయి, సూచిస్తుంది,మరింఅనుభవం,నైపుణ్యం ఉందని సూచిస్తుంది.ఈ బెల్ట్లు కరాటే, జియుజిట్సు వంటి వాటిలో ఉంటాయి. అన్నారు.




## ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులు శిక్షణ.

తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.



ఈనెల 11న జరగనున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను ఎలాంటి ఒక తోకలు జరగకుండా ముందస్తు ప్లాన్ ప్రకారముతో నిర్వహించాలని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ రావు అన్నారు సోమవారం నాడు అనంతరం మోడల్ స్కూల్ ఎన్నికలలో విధులలో పాల్గొనే ప్రొజెటింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ ఎంఈఓ శాంతయ్య ప్రొసీటింగ్ అధికారులు కే అశోక్ రెడ్డి సత్తిరెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

పెద్దవూర డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్టేజ్ టు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఎంపీడీవో ఉమాదేవి ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు స్టేజి 2 పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ దగ్గర నుండి మెటీరియల్ అందజేత వ రకు పోలింగ్ స్టేషన్లో సౌకర్యాలు కల్పించుట, సర్పంచ్ వార్డు మెంబర్లు, కౌంటింగ్, ఎన్నికల ఫలితాల ప్రకటన ఉపసర్పంచ్ ఎన్నిక అన్ని విధులు స్టేజ్ టు అధికారులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో మాన్ పవర్ ఆఫీసర్, ఎంఈఓ తరి రాము, ట్రైనర్లు ఇరుమాది పాపి రెడ్డి, మేదరి దేవేందర్, స్టేజి టూ అధికారులకు శిక్షణ ఇచ్చారు.

# నేడు పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం

త్రిపురారం,డిసెంబర్ 8. ప్రభాతవార్త:.

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న నిర్వహించిన రెండో విడత ఎన్నికల్లో సర్పంచ్, వార్డు పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి పై అవగాహన సమావేశం నిర్వహించనున్న ట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. సోమవారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల ఆదర్శన ప్రవర్తన నియమావళి, ప్రచార సరళి, వ్య య వినియోగం తదితరములతోపాటు ఎన్నికల నిర్వహణలో పోలింగ్ సిబ్బంది, అధికారుల మార్గదర్శకాల మేరకు వ్యహా రించవలసిన తీరుపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# .అభివృద్ధి నా బాధ్యత :ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

## గట్టుప్పల్‌లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**మర్రిగూడ/గట్టుప్పల్, 8డిసెంబర్,ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. సభకు ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



హాజరై మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలకేంద్రంలో అభివృద్ధి చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, వాటిని దశలవారిగా పూర్తి చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లుగా పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మీది, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాది అని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు విజయవంతంచేయాలని కోరారు. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్నివిధాల కృషి చేస్తామని హామీ ఇచ్చారు.




## పోస్టల్ బ్యాలెట్ ఓట్లు...

**చండూరు, 8డిసెంబర్,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని గ్రామాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 18 పోలయినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని గ్రామపంచాయతీలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గ్రామాలవారిగా పుల్లెంల-3, బోడంగిపర్తి -1, కస్తాల3, ఉడతలపల్లి-2, కొండాపురం-2, గుండ్రపల్లి-1, శిర్దేపల్లి-1, బంగారి గడ్డ -1, తాస్కానిగూడెం-1, గొల్లగూడెం-1, తుమ్మలవల్లి-1, ధోనిపాముల-1. మొత్తం 18 ఓట్లు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు.

## మద్యం తాగి గొడవలు సృష్టిస్తే చర్యలు

### తప్పవునేటి సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలు

### ఎస్ఐ పుష్పాల రామారావు



**వైరా టౌన్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త)**

మద్యం తాగి గొడవలు సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు, స్థానిక సంస్థలు ఎన్నికల నేపథ్యంలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించడం కానీ గొడవలు పెట్టడం గాని చేయవద్దని ఆయన సూచించారు. మంగళవారం సాయంత్రం నుండి ఈ నెల 11 సాయంత్రం వరకు వైరా మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరు నిబంధనలో అతిక్రమించొద్దని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని అలాకాకుండా మద్యం మత్తులో గొడవలకు కారణం అయితే అలాంటి వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా 144 సెక్షన్ నిబంధనలను అతిక్రమించిన చర్యలు తప్పవు అన్నారు. మత్తుకు బానిస కావడం మీ జీవితానికి ప్రమాదం అని మత్తు అనేది మీ ఆరోగ్యతోపాటు మీ జీవితాన్ని కూడా పూర్తిగా పాడు చేస్తుందని మీకున్న బందలను కూడా దూరం చేస్తుందని తెలిపారు. ఎప్పటికప్పుడు పోలీసులు నీకు ఉంటుందని ఎక్కడైనా మద్యం తాగి పట్టుబడ్డ కేసు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా విధులకు ఆటంకం కలిగించిన చర్యలు తప్పవని ఎస్ఐ రామారావు తెలిపారు.

## ఎన్నికల్లో కోతుల బెడద ప్రధాన ఎజెండా

**కారేపల్లి డిసెంబర్ 8 ప్రభాత వార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు ఆయా గ్రామ పంచాయతీల్లో కోతుల బెడదే ప్రధాన ఎజెండాగా మారింది. సింగరేణి మండలంలో దాదాపు అన్ని పంచాయతీల్లోనూ కోతుల బెడద తీవ్ర రూపం దాల్చడంతో ఎన్నికల బరిలో సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు..గ్రామీణ ప్రాంతాల్లో కోతుల బెడత తీవ్రతరం అవుతోంది కేంద్రమైన కారేపల్లి లో పగలే కాక రాత్రి సమయాల్లో వీధుల వెంబటి ప్రయాణించాలన్న ప్రజలు కోతులు దాడి చేస్తాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వారికి ఈ కోతులు కొత్త తిప్పలు తెచ్చి పెడుతున్నాయి. రైతులు స్థానిక ప్రజలుఎన్ని ప్రయత్నాలు చేసినా రోజురోజుకు కోతుల బెడత ఎక్కువ అవుతుంది తప్ప ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పుడు గ్రామాల్లో అన్ని సమస్యలకంటే కోతల సమస్యే ప్రధానంగా మారింది. పంచాయతీ ఎన్నికల్లో ఎవరు పోటీ చేసినా కోతుల సమస్య తీరిస్తేనే ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు ప్రజలు. దాంతో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వీటన్నింటిని పక్కనబెట్టి ఇప్పుడు కోతుల సమస్యపైనే దృష్టి సారిస్తున్నారు ప్రజలు. ఈ కోతుల సమస్యను ఎవరు తీరిస్తే వారికే ఓటేస్తామంటూ చెబుతున్నారు. ఎందుకంటే గ్రామాల్లో ఉన్న ఎన్నో సమస్యల కంటే కోతుల సమస్యే ప్రధాన సమస్యగా మారింది.

## మర్రిగూడలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం...



**మర్రిగూడ, 8డిసెంబర్,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలంలో ఈ నెల 11న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపిడివో సోమవారం మునయ్య తెలిపారు. మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ పదవికి 2స్థానాలు ఏకగ్రీవంకాగా, మిగిలిన 16 పంచాయతీలకు 58మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని వివరించారు. అలాగే మండలంలో మొత్తం 170 వార్డు సభ్యుల స్థానాలకు 30 ఏకగ్రీవాలు నమోదు అయ్యి, మిగతా 140 వార్డులకు 394 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంపిడివో మునయ్య వెల్లడించారు.

## రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో స్వర్ణపతకం సాధించిన వేదగౌడ్



**మర్రిగూడ, 8డిసెంబర్,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పంతంగి గీత లక్ష్మిపతి గౌడ్‌ల కుమార్తె పంతంగి వేద రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో స్వర్ణపతకం సాధించింది. ఈ నెల 6,7 తేదీలలో సంగారెడ్డిజిల్లా జరిగిన రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో కిక్‌లైట్ విభాగం, లైట్ కాంటాక్ట్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణపతకాలు గెలుసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ కిక్‌బాక్సింగ్ టీం కోచ్ వై. రాజువద్ద శిక్షణ పొందుతూ ఈ విజయం సాధించడంపట్ల తల్లిదండ్రులు, కోచ్‌లతోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఊట్కూరు ఉప సర్పంచ్ గా కర్నాటి

**కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

ఊట్కూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా కర్నాటి రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్ ఈసం హనుమంతరావు, వార్డు సభ్యులు సోమవారం సమావేశమై ఉప సర్పంచ్ గా కర్నాటి రాజేంద్ర ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రిటర్నింగ్ అధి కారి కిషన్, స్థానిక పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, సర్పంచ్ హనుమంతరావు సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించడం జరిగింది.

## గట్టుప్పల్ అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమైంది: కర్నాటి



**మర్రిగూడ/గట్టుప్పల్, 8డిసెంబర్,ప్రభాతవార్త:**

గట్టుప్పల్‌కు కాంగ్రెస్‌పార్టీ ఏమీ చేయలేదని, బిఆర్ఎస్ పాలనలోనే గట్టుప్పల్ నూతన మండలంగా ఏర్పడి అభివృద్ధి సాధించిందని మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. సోమవారం బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అవ్వారి శ్రీనివాసులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని 12వ వార్డులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుపై తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గట్టుప్పల్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బిఆర్ఎస్‌కు మద్దతు అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ మండలంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగం పూర్తి...



**మర్రిగూడ/గట్టుప్పల్, 8డిసెంబర్,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఉపయోగించిన ఓటర్లసంఖ్యను అధికారులు సోమవారం వెల్లడించారు. మండలంలోని పలుగ్రామాలకు చెందిన ఉద్యోగులు, విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాలవారిగా పోస్టల్ బ్యాలెట్ వివరాలు నామాపురం -4, వెల్మకన్నె- 3, తెరటుపల్లి-1, అంతంపేట -2, గట్టుప్పల్ -4. మొత్తంగా మండలంలో 14మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల నిర్వహణ అధికారి పేర్కొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ/ శాలిగౌరారం. ప్రభాతవార్త. డిసెంబర్ 08



సోమవారం ఆమె శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని ,పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పోలింగ్ బాక్సు లను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతుల్లో ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ ,స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గ దర్శకాలు ఇవ్వాలన్నారు. రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సు లు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు .పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని,ప్రవేశ,, నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాలు ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు. అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ వసతులు ,వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జడ్పీ సీఈఓ శ్రీనివాస్ రావు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటయ్య, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, శాలిగౌరారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా నగర సంకీర్త



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 08

నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా సోమవారం తెల్లవారుజామునందే స్వామివారి సుప్రభాత సేవ నిత్యకాయంకర్యములు పూజా కార్యక్రమాల అనంతరం మేళ తాళాలతో గ్రామమంతట అభిషేక కలశములు స్వామివారి విగ్రహంతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరలు ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలయం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహాన్ని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వ్యవస్థాపకులు పెండోట సోమయ్య గురు స్వామి తన శిరసున దాల్చగా అయ్యప్ప మాల ధరలు అభిషేక కలశములు తో నగరమంతట భజనలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ వీధి వీధి తిరుగుతూ స్వామివారి పవిత్ర జలాన్ని సంప్రోక్షణ చేస్తూ అందరికీ స్వామి వారి దర్శన భాగ్యాన్ని కలిగించారు. స్వామి వారి పవిత్ర జల సంప్రోక్షణతో గ్రామంలో ఎక్కడ కూడా విష జ్వరాలు అంటువ్యాధులు వంటివి రావు అని భక్తుల నమ్మిక. నగర సంకీర్తన లో భాగంగా వస్తున్న అయ్యప్ప స్వామికి ప్రతి ఇంటి నుండి కూడా భక్తులు నీళ్లతో వారి పాదాలను అభిషేకించి తమ ముక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు ఆంజనేయ స్వామి మాల ధరలు చిన్న పెద్ద అందరు కూడా ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో స్వామి వారి భజనలు కీర్తనలు పాడుతూ పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

నకిరేకల్. ప్రభాతవార్త. డిసెంబర్ 08




నకిరేకల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ బాలికల ఉన్నత పాఠశాలలో 1999. 2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు పూర్వ విద్యార్థులంతా గతంలో తాము చదువుకున్న తమ పాఠశాలలకు చేరుకున్నారు 25 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలిసి తమ యోగక్షేమాలు పంచుకున్నారు పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య తోపాటు నాడు తమకు విద్య విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు అంతా కలిసి తమ గురువులను ఘనంగా సన్మానించారు పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇంజనీర్లు గాను డాక్టర్లు గాను ఉపాధ్యాయులుగా కొంతమంది విద్యార్థులు విదేశాలలో స్థిరపడ్డారు వారిని పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయిలోకి వెళ్లేందుకు తమను తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు ఎన్నో సంవత్సరాల తర్వాత ఎంతో పని ఒత్తిడిలో ఉన్నా కూడా అదే ఉత్సాహంతో వారి పనులను పక్కనపెట్టి తమ కుటుంబాలతో సహా ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకొని ఒకరితో మరొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకున్నారు విదేశాలలో స్థిరపడిన పూర్వపు విద్యార్థి నాగరాణి మాట్లాడుతూ పాఠశాల నాకు కష్టపడి పనిచేయడం, అంకితభావం మరియు అర్థవంతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం యొక్క విలువను నేర్పింది. తామంతా ఇక్కడ గడిపిన తమ పాఠశాల జీవితాన్ని మరోసారి మెమరీ వేసుకొని అందరూ ఆనందాన్ని నింపుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి బాలికల ఉన్నత లపాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య, సీతారాములు, శంకర్, అలివేలు, విజయలక్ష్మి, సబియా బేగం పూర్వ విద్యార్థులు నాగరాణి శ్రీదేవి రేణుక స్వరూప శిరీష తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ ఫలాలు

చిట్యాల రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త





:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచి, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓటర్లను కోరారు. సోమవారం చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో బీఆర్ఎస్, చిన్నకాపర్తి గ్రామంలో బీజేపీ బలపర్చిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రూపని సోనియా, రుద్రారపు భిక్షపతి లతో పాటు వార్డుసభ్యులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రధాన రహదారి వెంట ర్యాలీగా వెళ్తూ ఓటర్లను కలిశారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిరుమర్తి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాలకు అనేక అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. గ్రామాల్లో మరింత ప్రగతి సాధించాలంటే పార్టీ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పేరేపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వరికుప్పల భిక్షపతి, వరికుప్పల ఎల్లయ్య, వరికుప్పల నరేందర్, రూపని దశరథలు బీఆర్ఎస్ లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కొలను వెంకటేష్ గౌడ్, రూపని లింగస్వామి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కొలను సతీష్ గౌడ్, రుద్రారపు శంకరయ్య, గంగాపురం భాస్కర్ గౌడ్, బోయపల్లి స్వామి, వలిగొండ రామచంద్రం, పెరిక సైదులు, నర్సింహ, రామకృష్ణ, నరేందర్, స్వామి, దుర్గయ్య, మల్లేష్, వెంకటరమణ, వార్డు సభ్యుల అభ్యర్థులు ఉన్నారు.

# 10 వరకు పోస్టల్ బ్యాలెట్

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 08

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి ఈనెల 10వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిషత్ కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ స్వీకరించబడినని ఎంపీడీవో ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడానికి ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ మరియు ఐడి కార్డుతో నార్కెట్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించి తమ పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..





కట్టంగూర్ డిసెంబర్ 8, ప్రభాతవా ర్త

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్ కు, వార్డు సభ్యులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కట్టంగూర్ పట్టణానికి అని విధాలుగా అభివృద్ధి చేస్తామని అందుకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని, గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ని విధ్వంసం చేశారన్నారు. కట్టంగూర్ సర్పంచిగా పోటీ చేసినప్పుడు చాలా నాగమ్మ వెంకన్న గౌడ్ ని గెలిపించాలని, ఈ గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కట్టంగూరు పట్టణంలో ఉన్న బ్రిడ్జ్ లు డ్రైనేజ్ లు నిర్మాణం చేపడుతామని, ఇండ్లు లేని పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, పట్టణంలో అంగడి, గ్రామ పంచాయతీ ని అద్భుతంగా తీర్చుద్దిదుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మన గ్రామం మహిళా సమాఖ్య ద్వారా ఇండస్ట్రియల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే వీరేషానికి కట్టంగూర్, మేర సాహెబ్ గూడెం, అంబటివాగు రాంనగర్, అంబేద్కర్ నగర్ కాలనీలలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బుచ్చాల నాగలక్ష్మి వెంకన్నగౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ రెఫరెండం సర్పంచ్ గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, గోషిక అంజన్ కుమార్ స్వామి, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, గాదగోని వెంకన్నగౌడ్, బొడ్డుపల్లి రమేష్, ఐతగోని సైదులుగౌడ్, కొంపెల్లి సైదులు, కోమటి దశరథ, పొడిచేటి సైదులుగౌడ్, మద్దెల గణేష్, ఎరుకల సైదులు, శశిధర్ పాల్గొన్నారు.

# నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు: సిఐ

చిట్యాల రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని నార్కట్ పల్లి సీఐ కైగూరి నాగరాజు అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఎన్నికల నియమావళిపై ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, యువతకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన చిట్యాల ఎస్ఐ మామిడి రవి కుమార్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు. ఎలాంటి సమస్యలున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని పేర్కొన్నారు.

## హోంగార్డు సిబ్బంది సమస్యలపై దర్బార్

### హోం గార్డ్ ఆఫీసర్స్ సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ .ప్రభాతవార్త .డిసెంబర్ .08**

జిల్లా పోలీస్ శాఖలో అంతర్భాగమైన హోంగార్డ్ సిబ్బంది పోలీసులతో సమానంగా శాంతి భద్రతల పరిరక్షణలో అనునిత్యం కష్టపడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డు సిబ్బందికి ఏర్పాటు చేసిన దర్బార్లో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హోంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో భాగమై శాంతి భద్రతల పరిరక్షణ,ట్రాఫిక్ నియంత్రణ, నేర సంబంధిత విధుల నిర్వహణ వీరి పాత్ర ప్రశంసనీయం అని అన్నారు.హోంగార్డ్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వేతనాన్ని ..921 నుండి ..1000కి, అలాగే పరేడ్ అలవెన్స్ను ..100 నుండి ..200కి పెంచడం, యూనిఫామ్ అలవెన్స్ 7500 రూపాయలు,విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి ..5 లక్షల ఎక్స్‌గ్రేషియా లాంటి సంక్షేమాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.




సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో, అంకిత భావంతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. అలాగే ఆరోగ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూయించాలని తెలిపారు. హోంగార్డ్ సంక్షేమానికి,సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్బి డిఎస్పి మల్లారెడ్డి,ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు,ఎస్బిసిఐ రాము,హోంగార్డ్ ఆర్.ఐ శ్రీను, అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, యం.టి ఆర్.ఐ సూరపు నాయుడు, ఆర్.ఎస్ ఐ శ్రావణి,హోమ్ గార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

## మీ సేవకుడిగా ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**డిసెంబర్ 8 ప్రభాతవార్త తిప్పర్తి**

గ్రామపంచాయతీ సర్పంచు ఎన్నికల ప్రచారంలో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని శ్రీమతి బద్దం రజిత సుధీర్ కు అపూర్వ స్పందన...ఈరోజు తిప్పలమ్మ గూడెం, ఎస్సీ కాలనీ, పోలగోని బజారు, బస్టాండు సెంటర్ గుండా కొనసాగిన ర్యాలీలో భారీ సంఖ్యలో మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బద్దం సుధీర్ తిప్పర్తి గ్రామంలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సేవ ను గ్రామస్తులు గుర్తుకు చేసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్నామని బద్దం సుధీర్ అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో, తిప్పర్తి గ్రామ



పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి శ్రీమతి బద్దం రజిత స్పష్టం చేశారు.తిప్పర్తి గ్రామ సర్పంచిగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రజిత అన్నారు.

## గుమ్మల మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలు

**నల్గొండ రూరల్ డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు ఊట్కూరి రాములు, మొహమ్మద్ లతీఫ్ లు మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాగరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ



బలోపేతానికి, ఐక్యతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ మహమ్మద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావిరాల వరప్రసాద్, సల్వాది సైదులు, చింత లింగస్వామి, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొంగురాల శంకర్, ఉట్కూరి స్వామి తదితరులున్నారు.

## ముచర్ల మల్లయ్య మృతి బాధాకరం

**_(పి.ఏ.పల్లి)డిశంబర్ 08 ప్రభాత వార్త**



:మండల పరిదిలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన ముచర్ల మల్లయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం చాకలిశేరిపల్లి గ్రామంలో మల్లయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరంకుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అనుమల మండల విద్యాధికారిగా శ్రీనయ్య

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 8:**



అనుముల మండల విద్యాధికారిగా మారేపల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనయ్య పదోన్నతి పై సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సంఘ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంఈఓ శ్రీనయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. సన్మానించిన వారిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, నాగిరెడ్డి, దాస వెంకన్న, వెంకటరమణారెడ్డి, శైలజ, యుటిఎఫ్ సంఘం నాయకులు పెరుమాల వెంకటేశం, కట్ట మధు, మద్దెల ప్రసాద్, ఆపస్ గుర్రం ప్రభాకర్ రెడ్డి, కోడుమూరు వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## పున్నా కైలేష్ ని సన్మానించిన అనుముల మండల పద్మశాలి సంఘం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 8:**



నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నీ అనుముల మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు డాక్టర్ కుకుడల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామిని సుధాకర్ , గౌరవ సలహాదారులు కొంగరి రమణయ్య లు శాలువాలు కులమాలతో ఘనంగా సన్మానించి అనుమల మండల పద్మశాలి సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు ఎన్నికైనందున వారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలింగ్ కేంద్రాల్లాలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**మద్దిరాల/డిసెంబర్8:ప్రభాతవార్త**



:మండల కేంద్రంతో పాటుమండలంలోని చిన్ననెమిల,మామిండ్లమడవ, జి కొత్తపల్లి, కుంటపల్లి, కుక్కడం, గుమ్మడివెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ సోమవారం పరిశీలించారు.పోలింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్స్, లైట్స్,టాయిలెట్స్, ర్యాంప్, మంచి నీటి వసతి లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ కోరారు.పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలిపదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు.ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి,తహసిల్దార్అయేషాపర్వీన్,మండల ప్రత్యేక అధికారి నాగయ్య, పంచాయతీ సెక్రెటరీ తేజస్వి,ఉపాధ్యాయులు శ్రీను,జ్వాల, సల్మాన్ అధికారులు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ,వార్డుమెంబర్ అభ్యర్థులకు అవగాహన

**మోతె.. డిసెంబరు 8 ప్రభాత వార్త.**



.మోతె మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డుమెంబర్లకు సోమవారం మండల కేంద్రంలో వ్యయ ఖర్చులపై ,ఎన్నికల నియమావలులపై ఎంపిడిఓ ఆంజనేయులు, తహశీల్దార్ వెంకన్న అవగాహన కల్పించారు. సర్పంచ్ ఎన్నికల్లో 5000 వేల పైన జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు 2లక్షల ఏబై వేల వరకు ఎన్నికల్లో ఖర్చు చేయవచ్చునని ,5000 లోపు జనాభా ఉన్న గ్రామాల్లో రూ .1,50,000 ఖర్చు చేయవచ్చునని, 5000 పైన ఉన్న జనాభా ఉన్న గ్రామాల్లో వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థులు 50వేల వరకు ఖర్చు చేయవచ్చునని , 5000 జనాభా లోపు ఉంటే 30 వేల రూపాయలు ఖర్చు చేయవచ్చునని తెలిపారు .వ్యయ ఖర్చుల వివరాలు 45 రోజుల్లో ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అరుణ. ఎస్సై అజయ్ కుమార్. ఏఎస్ ఓ శ్రీనివాసరెడ్డి, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి,సంబందిత ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలి

**సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి**

బీబీనగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:



శాంతి భద్రతలకు భంగం కలగకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ ఎం. ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పోలీసు కవాతు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఆదేశాలను అందరూ కచ్చితంగా పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత ఎన్నికల కేసుల్లో ఉండవద్దని, ఎన్నికల ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉన్న పోలీసులకు సమాచారం సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి సమాచారం ఉన్న 100కు డయల్ చేయాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ఎన్. రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాచనపల్లి సర్పంచ్ అభ్యర్థి తండ్రిపై పాశవిక దాడి


**బొమ్మలరామారం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త)**

:యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మాచనపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఉద్రిక్తత చోటుచేసుకుంది. సర్పంచ్ అభ్యర్థి దాసరి సూర్యప్రకాశ్ రెడ్డి తండ్రి, రిటైర్డ్ హెడ్మాస్టర్ దాసరి శ్రీనివాస్ రెడ్డిపై అదే గ్రామానికి చెందిన దాసరి కృష్ణారెడ్డి అలియాస్ చిన్న కృష్ణారెడ్డి పాశవికంగా దాడి చేసిన ఘటన గ్రామంలో కలకలం రేపింది.గ్రామానికి జనరల్ రిజర్వేషన్ రావడంతో అధికారపక్షం తరఫున దాసరి సూర్యప్రకాశ్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇదే కుటుంబానికి చెందిన దాసరి కృష్ణారెడ్డి సోదరుడు వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.ఓట్ల కోసం హైదరాబాదులో నివసించే గ్రామస్తులను కలిసేందుకు సూర్యప్రకాశ్ రెడ్డి వెళ్ళిన సమయంలో, పొలం వద్ద ఒంటరిగా ఉన్న శ్రీనివాస్ రెడ్డిపై కృష్ణారెడ్డి దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. మొదట గోళ్ల తో గికుతూ బాధితుడికి తీవ్రగాయాలు చేయడంతో పాటు, అక్కడే చెట్లు నరుకుతున్న కూలీల వద్ద నుండి గొడ్డలి స్వాధీనం చేసుకుని దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. గొడ్డలితో నులిమి తిప్పుతూ భయభ్రాంతులకు గురిచేశాడని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ ఘటన ఎస్సై రౌండ్స్ నిర్వహిస్తున్న సమయంలోనే జరిగినట్లు సమాచారం. పోలీసు వాహనం వస్తున్నది గమనించడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిసింది. గతంలో కూడా ఇదే వ్యక్తి గ్రామంలోని మరో ఇద్దరిపై ఇటువంటి దాడులు చేసిన కేసులు నమోదు కాగా, ఇప్పుడు మళ్లీ ఎన్నికల వేళ ఘర్షణాత్మక చర్యలకు దిగడం గ్రామ ప్రజల్లో ఆందోళనకు దారి తీసింది.ఎన్నికల సమయంలో ఇటువంటి దాడులు ఓటర్లలో భయం సృష్టిస్తాయని, నిందితుడిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. నిందితుడు దాసరి కృష్ణారెడ్డి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్**

భువనగిరి రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త



: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పైలట్ గ్రామమైన బండ సోమారంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తుందని దీనిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 110 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే నిదర్శనమని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సర్పంచి అభ్యర్థి దానం కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,ఈరాపాక నర్సింహా,పిట్టల బాలరాజు, పడిగేలా ప్రదీప్, బింగి నరేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గున్నారు.

## అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

.నూతనకల్.. డిసెంబర్ 08 ప్రభాత వార్త.

.అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నకెరకంటి వెంకన్న,మండల పరిధిలోని యడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలిమినేటి రాధిక కృష్ణ ప్రశాంత్ ల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్కువ రోజుల్లోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ, పేదలకు సరియైన తిండిని అందించే దిశగా సన్నబియ్యం పంపిణీ,రైతులకు రుణమాఫీ తో పాటుగా గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థులు గెలిచినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలంతా గ్రామాభివృద్ధిని కోరుకుంటూ మీ అమూల్యమైన ఓటును వేసి అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మద్రు ప్రసాదరావు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు అభినందనలు

**మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



రెండు రోజుల క్రితం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 69వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్ 14 బ్యాడ్మింటన్ బాలబాలికల విభాగం లో నల్లగొండ జిల్లా క్రీడా కారులు సిల్వర్ మెడల్ సాధించారు. సోమవారం మిర్యాలగూడ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా జట్టు క్రీడా కారులైన టి. అక్షి త్ రెడ్డి, బీ. తనిష్ రతన్, జి. దీపక్ నాయుడు, ఆర్. కార్తికేయ, ఎస్ డీ గయాజుద్దీన్ తదితరులను కోచ్ రామకృష్ణ అభినందించారు.




## స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

భువనగిరి రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండలంలోని తుక్కాపురం, బండసోమారం గ్రామాలలో గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది గ్రామ వీధులలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరూ సమయమనం పాటించాలని,నాయకుల ప్రలోభలకు గురి కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.మద్యం సేవించి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఎస్సై శ్రీశైలం..



బొమ్మలరామారం డిసెంబర్ 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బొమ్మలరామారం మండలం లోని చీకటిమామిడి గ్రామంలో సోమవారం ఎస్ఐ బుగ్గ శ్రీశైలం 20 మంది పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఓటర్లను ఎలాంటి ప్రలోభాలు బెదిరింపులకు పాల్పడరాదని అసాంఘిక కార్యకలాపాలు చేయవద్దు అని పోటీ చేసే అభ్యర్థులు ఎలక్షన్ నియమ నిబంధనలను పాటించాలని లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు...

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అభ్యర్థులు సహకరించాలని స్టేజ్ 2 ఎన్నికల అధికారి మాలోతు దశరథ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి బంటు సైదులు, మట్టపల్లి సైదమ్మ, భానుబేగం, చంద్ర శేఖర్, మైబెల్లి,అశోక్ వర్మ, కోటమ్మ, సైదాభి,నరేష్,సైధమ్మ, తదితరులు పాల్గొన్నార్రు.



## నిజాయితీకి నిలువుటద్దం ఆర్టీసీ ఉద్యోగి

డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:నిజాయితీకి నిలువుటద్దం ఆర్టిసి ఉద్యోగాన్ని చెప్పక తప్పదు. వివరాల్లోకి వెళితే తేదీ 06.12.2025 రోజున ఆర్టిసి వరంగల్ 1 డిపోకు చెందిన టీ.ఎస్.03 యు.సి.6939 పల్లె వెలుగు బస్సు లో సిద్దిపేట డ్యూటీ చేస్తున్న ఎం. సవిత స్టాఫ్ నెంబర్ 652595 అనే కండక్టర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో సిద్దిపేటలో బస్సు ఎక్కి సముద్రాల తర్వాత రేగొండ స్టేజీలో బస్సు దిగిన ఒక ప్రయాణికురాలు మండల రమ్య అనే ప్రయాణికురాలు తన పుస్తెలతాడు బస్సులో పోగొట్టుకొని మర్చిపోయి వెళ్ళిపోయినది. దానిని గమనించిన కండక్టర్ ఎం. సవిత ఆ బంగారు పుస్తెలతాడును నిజాయితీగా డిపోలో అప్పగించడం జరిగింది. అట్టి పుస్తెలతాడును సోమవారం తేదీ 08.12.2025 రోజున సదరు ప్రయాణికురాలకు ఆ పుస్తెలతాడు తిరిగి డిపో మేనేజర్ పుప్పాల అర్పిత చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించడం జరిగింది.



దాని విలువ సుమారు 3 లక్షల 50 వేల రూపాయలు ఉంటుంది అని ప్రయాణికురాలు చెప్పి సంతోషం వ్యక్తం చేస్తూ నిజాయితీగా తన పుస్తెలతాడును డిపోలో ఇచ్చి తనకు అందించిన కండక్టర్ కి, ఆర్టీసీ డిపో మేనేజర్ కు, ఆర్టీసీ సిబ్బందికి ఆ ప్రయాణికురాలు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్ కుమార్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సూరం నారాయణ రావు, మరియు ఎర్నింగ్స్ డిసి కె. సారంగం పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్లను కలిసిన ఆర్టీసీ వరంగల్ ఆర్.ఎం

డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సోమవారం వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా మర్యాదపూర్వకంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఎఎస్, ములుగు ఎస్పి కేకన్ సుధీర్ రామ్నాథ్ ఐపీఎస్ ని, మరియు ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి కిషన్ జాదవ్ ఐ.ఎఫ్.ఎస్ లను కలిసి మేడారం జాతరకు సంబంధించి ఆర్టీసీ చేస్తున్న ఏర్పాట్ల గురించి, నడపవలసిన బస్సుల వివరాలు, జాతర కొరకు వచ్చే సిబ్బందికి చేయవలసిన ఏర్పాట్లు మరియు జాతరకు వచ్చే ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి ఇతర శాఖల నుంచి ఆర్టీసీకి అందవలసిన



సహకారం గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్ లు పూర్తిగా సహకరించి జాతర విజయవంత చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కాజీపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)



ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ,వనం మహిళ సహకార సంఘం ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకి,చలికాలం వాళ్ళంతా చలికి వణుకుతున్నారు.అని వారిని గుర్తించి,వారికి వనం మహిళ సంఘం,సీఈఓ.,ఎస్.ఆర్,నిర్మల మాట్లాడుతూ వృద్ధులను ఇంటి నుంచి బయటకు పంపించే రోజులు కాబట్టి మీరు అదిర్య పడవద్దు మీకు అండగా మేము ఉంటాం అని వారికి భరోసా ఇచ్చి వారికి బాధపడొద్దు అని ధైర్యం చెప్పారు చెప్పారు.ఇందులో స్థానిక, కార్పొరేటర్,సోడా.కిరణ్ వనం మేనేజర్, అజయ్ కుమార్, కుమ్మరి.రవి కుమార్,వనం కోఆర్డినేటం ౯,ఎస్,రాజేశ్వరి,సుందరి,వృద్ధుల సంక్షేకోఆ ర్డినేటర్,యుగేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,ద్వారా ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

కాజీపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)

సోమవారం రోజున ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,టేకులగూడెం సంఘ సభ్యుడు,మహమ్మద్.మస్తాన్ తండ్రి.గుడుమియ, కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,జీవిత బీమా ద్వారా సామూహిక నిధి 1,క్లైమ్ 35000,అభయనిధి విపత్యయం 10000.సమితి, సంఘ,పాలకవర్గ,గణకుల ఆధ్వర్యంలో వారి భార్యకు డబ్బులు అందించారు. ఈ కార్యక్రమంలో మడికొండ సమితి అధ్యక్షులు ఊకంటి.రవీందర్ రెడ్డి,టేకులగూడెం సంఘ అధ్యక్షులు,మాచర్ల.వెంకటస్వామి,గణకులు,సందెల.దయాకర్,ఉపాధ్యక్షులు, నాగిళ్ళ. రాజు, పాలకవర్గ సభ్యులు, వాతంగి. రమణాకర్, కరుణాకర్,లింగం.సం దీప్,రెడ్డి,నదిరే పు.భిక్షప ి.మాచర్ల.స మరాస్వామి,అలుగోజు.వేణు,చారి,శీలం.నమ్మయ్య,మహమ్మద్.అబిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మేధా కాన్సెప్ట్ హైస్కూల్లో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్

కాజీపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)

కాజీపేట్ రహమత్ నగర్ లోని మేధా కాన్సెప్ట్ స్కూల్ నిర్వహించిన బెల్ట్




పరీక్షల్లో 20 మంది విద్యార్థులు బెల్టులు సాధించారు. వారిని,ప్రిన్సిపల్,డైరెక్టర్,వి.మధుకర్ రెడ్డి అభినందించారు.వారిలో 10మంది విద్యార్థులు నారింజ బెల్ట్లు,10మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ సాధించారు.అన్నారు. మాస్టర్.ఐ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారింజ బెల్టులు,బ్రౌన్ బెల్టులు ప్రధానంగా మార్షల్ ఆర్ట్స్ ర్యాంకింగ్ సిస్టమ్లో తదుపరి స్థాయిలను సూచిస్తాయి, నారింజ బెల్ట్ సాధారణంగా పసుపు తర్వాత వస్తుంది.పెరుగుతున్న,నైపుణ్యాన్ని సూచిస్తుంది, అయితే బ్రౌన్ బెల్ట్ బ్లాక్ బెల్ట్కు ముందు ఉన్న ఉన్నత స్థాయిని సూచిస్తుంది, ఇది విద్యార్థికి మరింఅనుభవం,నైపుణ్యం ఉందని సూచిస్తుంది.ఈ బెల్ట్లు కరాటే, జియు జిట్సు వంటి వాటిలో ఉంటాయి. అన్నారు.

# ప్రజలపై ప్రేమ ఉన్న నాయకుడు కేసీఆర్

**మానవత్వ కోణంలో ఆలోచించే కేసీఆర్ కంటి వెలుగు పథకంకేసీఆర్ పై పగతో కాంగ్రెస్ కంటి వెలుగు పథకాన్ని ఆపిందిసంక్షేమ అభివృద్ధి యుగం కేసీఆర్ పదేండ్ల పాలప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**



డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం రోజున కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు, పార్టీ శ్రేణులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలను పంపిణీ చేశారు. కాగా హనుమకొండలోని డాక్టర్ అగర్వాల్స్ సహకారంతో కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కేసీఆర్ దీక్ష ప్రాముఖ్యతను నేటి తరానికి, యువతకు తెలిపేందుకు దీక్షా దివస్ పేరిట 11 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది.కేసీఆర్ గారి 14 ఏండ్ల పోరాటంతోనే 60 ఏండ్ల స్వరాష్ట్ర కల సాకారం అయ్యింది. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయి. అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయి అని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసింది. కూల్చివేతలు, ఎగవేతలు, మాట తప్పడాలు తప్ప తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదు అని విమర్శించారు. 420 హామీలు, 6 గ్యారంటీల అమలు మరిచి కాంగ్రెస్ డై వర్షన్ పాలిటిక్స్ చేస్తోంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునకు అడుగుపడిన డిసెంబర్ 9 2009న మొదటి అడుగుపడిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం అని అన్నారు. మంగళవారం జరిగే విజయ్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరవుతారు అని అన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ ్మ నారాయణ, జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, నరెడ్ల శ్రీధర్, నార్లగిరి రమేష్, నయీమొద్దీన్, సదాంత్, పానుగంటి శ్రీధర్, సల్వాజి రవీందర్ రావు, దువ్వ కనక రాజు, బుద్దె వెంకన్న, కొండపాక రఘు, తక్కళ్లపల్లి వినీల్ రావు, కోండ్ర శంకర్, సంజీవ్, శ్రీధర్ రెడ్డి, బచ్చు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని

డిసెంబర్ 8 ప్రభాతవార్త హన్మకొండ టౌన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర సమావేశం జరిగిం ది. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రక్తదానం సహ మానవతా సేవల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చే సహాయం అమూల్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర పాలకవర్గానికి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులు నియామకాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులను త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలు మరింత బలోపేతం కావాలనిఆకాంక్షి ంచారు. సమావేశం ముగింపులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించి, నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, తోట రాజశేఖర్, కె. ప్రసాద్ రావు, జనార్దన్ రావు, మహేందర్ రెడ్డి, జిల్లా చైర్మన్లు గోలి అమరేందర్ రెడ్డి, ఎం. రాజేశ్వర్ రావు, మామిడి భీమ్ రెడ్డి, సాయి చౌదరి, భాస్కర్ రెడ్డి, వనజ రెడ్డి, వరప్రసాద్, కేశవ రెడ్డి, గంగేశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజన్న, కోటేశ్వరి, రాధాకృష్ణ, విజయ్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# అభ్యర్థులు నిబంధనల మేరకే ఖర్చుచేయాలి

**మేళ్ళచెరువు డిసెంబర్8 ప్రభాతవార్త:** మండలంలోని16గ్రామపంచాయితీలలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డుసభ్యుల అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘ నియమ నిబంధనల మేరకే ఖర్చు చేయాలని సోమవారం అధికారులు తెలిపారు. 5000లోపు జనాభా కలిగిన గ్రామపంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థి రూ.1లక్షా 50వేల వరకు, వార్డు అభ్యర్థి రూ.30 వేల వరకు, మేజర్ గ్రామపంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థి 2లక్షల 50వేల వరకు, వార్డు అభ్యర్థి 50వేల వరకు మాత్రమే ఖర్చుచేయవలసి ఉంటుంది. అభ్యర్థులు నామినేషన్ దాఖలుచేసే రోజునుంచి ఎన్నికల వరకు ఒట్ల లెక్కింపువరకు చేసిన ఖర్చు లెక్కలోకి వస్తుంది. నామినేషన్ సమర్పణ నుంచి పోలింగు ముగిసేవరకు అధికారులు ఖర్చులను తనిఖీ చేస్తుంటారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత 45రోజుల లోపులో ఖర్చుల వివరాలు సంబంధిత అధికారులకు అందజేయాలి. ఖర్చులను 45 రోజులలో తెలియజేయకుంటే గెలుపొందిన అభ్యర్థులు అర్హతకు వేటుపడి ప్రమాదమున్నది, పదవులు పోయే అవకాశము న్నది. ఇ.సి. నిర్ణయించిన ప్రకారమే ఖర్చులు చేయ్యాలని, ఖర్చుల వివరాలను నిర్లక్షయము చేయకుండా అధికారులకు తెలియజేయాలి. గెలుపొందిన అభ్యర్థులంతా ఎన్నికలసంఘ నియమావళి, నిబంధనల ప్రకారము నడుచుకోవాలని అధికారులు కోరారు.

## పోషకాహార ఉత్పత్తులపై రైతుల ప్రత్యేక దృష్టి పెట్టాలి: కెవికె శాస్త్రవేత్త కిరణ్

**గరిడేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



పోషకాహార ఉత్పత్తులపై రైతాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఏ కిరణ్ కోరారు. మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక ప్రదర్శన క్షేత్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో రైతుల నిద్దేశించి ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహార ఉత్పత్తుల్లో నాణ్యత పెరిగే దిశగా రైతాంగం వ్యవసాయం సాగు చేపట్టాలని కోరారు. పోషకాహార ఉత్పత్తులను సాగు చేసే విధంగా పలు రకాల విత్తనాలను శాస్త్రవేత్తలు కనుగొని రైతులకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే డి ఆర్ ఆర్ 48 సన్నగింజ రకాన్ని రైతులు సాగు చేసేందుకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రకపు వరి విత్తనం 135 నుంచి 140 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. ఈ రకపు వరి గింజలో 23.3 పి పి ఎం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీ151.1) కలిగిన పోష్టిక వరి రకమని తెలిపారు. ఈ రకాన్ని రాజేంద్రనగర్ లోని భారత వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన వరి విత్తనాన్ని డి ఆర్ ఆర్ 48(దాన్48) బయో ఫోర్టిఫైడ్ వరి విత్తనం అని అంటారని తెలిపారు. ఈ రకపు విత్తనం ఎండకు, తెగులును తట్టుకునే జన్యువులు కలిగి ఉండటం ద్వారా రైతులకు నాణ్యమైన పంటతోపాటు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఈ విత్తన సాగుతో గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోప సమస్యలను తగ్గించవచ్చున్నారు. దీంతోపాటు వరి పంట సాగులో చీడపీడలు, తెగుళ్ళు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, సరైన సాగు పద్ధతుల లాంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం డిఆర్ఆర్48 బయో ఫోర్టిఫైడ్ వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ. కిరణ్, సిహెచ్. నరేష్, డి. ఆదర్శ్, ఎన్. సుగంధి తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు కె వి కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జీవన్ బీమా చెక్కు అందజేత

**గరిడేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన బీమపంగు శాంత, గుండాల సైదులు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. వీరు గతంలో గరిడేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు నందు 436రూపాయల తో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పాలసీ తీసుకున్నారు. దీంతో చనిపోయిన బాధితుల కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ బీమా నుంచి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున 4 లక్షలు బీమా సంస్థ మంజూరు చేసిందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు గరిడేపల్లి బ్రాంచ్ మేనేజర్ కె .జనార్ధన్ తెలిపారు. ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవనబీమా చెక్కులను బాధితుల నామినీలు బీమపంగు మట్టయ్య, గుండాల మంగమ్మ కు బ్యాంకు మేనేజర్ జనార్ధన్ అందించారు. కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ ఎల్. ఆనంద్, ఎ.రామాంజినేయులు, బ్యాంకు సిబ్బంది తో పాటు హుజుర్నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ బి.గోపి, పి.శ్రావణ్ కుమార్, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రగతిలో విద్యార్థుల పాత్ర పెరగాలి



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** శాస్త్ర సాంకేతిక రంగాల ప్రగతిలో విద్యార్థుల పురోగతి పెరగాలని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవి కుమార్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నాసా సంస్థ ప్రాజెక్ట్ సమర్పణకు వెళ్లే విద్యార్థులకు నాసా నుంచి వచ్చిన టీషర్ట్స్ ను, మెటీరియల్స్ ను ఆయన పంపి ణీ చేసి మాట్లాడుతూ విద్యార్థు లు చదువులో సాంకేతికతను మెరుగుపరుచుకొని అంతర్జాతీ య స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ప్రతిభతో రాణించి రాష్ట్రానికి దేశానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్ట్ సమర్పణకు వెళు తున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ ప్రేమ్ సాగర్, శ్రీని వాసరెడ్డి, ప్రాజెక్ట్ మెంటల్ గురు వయ్య, హనుమ, బత్తిని శ్రీనివా స్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించండి .

**నేరేడుచర్ల డిసెంబర్ 8 ప్రభాత వార్త**



నేరేడుచర్ల పాలకవీడు మండలాల్లో సిపిఐ సిపిఎం పార్టీల తరపున సర్పంచ్ , వార్డ్ మెంబర్లుగా పోటీ చేస్తున్న వారినిగెలిపించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, సోమవారం ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం లో మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా, ఏ పార్టీ వారు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజలకు అవసరమైనప్పుడు ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సి వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడేది కమ్యూనిస్టులు అనే అన్నారు, నేడుదేశ పౌరులు అనుభవించే ప్రతి సౌలభ్యం కూడా వావపక్ష పార్టీలు ఉద్యమాలు చేసి సాధించుకున్నవేనని, పంటల భీమా పథకం కావాలని వామపక్ష రైతు సంఘాలు అనేక దశాబ్దాలు పోరాడి సాధించుకున్నాయని,పంటల భీమా పథకం కావాలని వామపక్ష రైతు సంఘాలు అనేక దశాబ్దాలు పోరాడి సాధించుకున్నాయని ఒంటరి మహిళలకు పెన్షన్ కావాలని వికలాంగులకు వితంతువుల పెన్షన్లు కావాలని దేశవ్యాప్త ఉద్యమాలను చేసిన ఫలితంగానే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఆయా రాష్ట్రాలు పథకాలు అమలు చేస్తున్నారని ఇప్పుడు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఉద్యమాలు చేస్తున్నామని కచ్చితంగా సాధించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణసిపిఐ కార్యదర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి, యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను టీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ పాల్గొన్నారు

## శ్రీకోదండరాముడికి పంచామృతాభిషేకాలు



**నేరేడుచర్ల డిసెంబర్ 8 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహ తేజ ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ,పుణ్యాహవాచనము, ఆలయంలోని ఉత్సవమూర్తులకు ఆవు పాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు అత్యధికారాలతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా విశేష పంచామృతాభిషేకాలు, నీరాజనమంత్రపుష్పము తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య భువనగిరి అంజయ్య, జట్టి వెంకన్న, కే సూరిబాబు, తాటికొండ నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, కిషోర్, కొణతం విజయలక్ష్మి, పొనుగోటి శోభ, తాటికొండ సునీత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సంకష్టహర చతుర్థి అభిషేకములు, అర్చనలు

**మేళ్ళచెరువు డిసెంబర్8 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో అరకల గణపతి స్వామివారి, శ్రీషిర్డిసాయిబాబా, శ్రీదుర్గాదేవి, శ్రీ గోదా, భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి, సువర్ణాకాలనీలో గల శ్రీ విఘ్నేశ్వరస్వామి, ప్రియానగర్ కాలనీలో గల శ్రీకృష్ణస్వామి, శ్రీకోదండరామస్వామి, శ్రీవిజయగణపతిస్వామి వారి ఆలయాలలో సోమవారం సంకష్టహరచతుర్థి సంధర్భముగా గణపతి ఆరాధనలు, హోమ ము లు, పంచామృత అభిషేకములు, సహస్రనామార్చనలు, హారతులు, దేవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు పలు పూజాకార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివదనం జశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, సుధర్శణం ప్రసాదాచార్యులు, మోహనక్రిష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ వామాదేవశివాచార్య, మారేపల్లి పవన్కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి



ఆలేరు, డిసెంబర్ 8,(ప్రభాతవార్త)

గ్రామాలలో ఎక్కడ చూసినా కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని చెబుతున్నారని కెసిఆర్ రావాలంటే గ్రామాలలో నిలబడే సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించినట్లయితే కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆలేరు మండలం సాయి గూడెం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇంతవరకు హామీలు నెరవేర్చలేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న మాట ఎటు పోయిందన్నారు. 2000 రూపాయల పింఛన్దారులకు 4000 రూపాయలు ఇస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వలేదని హేళన చేశారు. రాష్ట్రంలో చేతగాని పాలన ఎందుకు చేయాలని ఎద్దేవ చేశారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 50వేల రూపాయలు అప్పు ఉన్నదని చెప్పారు. గ్రామంలో కాంగ్రెస్ లో ఉండే లీడర్ల మాట మహిళలపై అసభ్యంగా మాట్లాడుతున్నారని అలాంటి మాటలు మాట్లాడితే గ్రామ మహిళలు వారికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గతంలో నేను అధికారంలో ఉన్నప్పుడు గ్రామాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఇప్పటికి కూడా గ్రామం అంటే నాకు ఎంతో ప్రేమ ఉన్నదని అందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముద్దేపాక దానమ్మ నరసయ్యల బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ , గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి, బీజాని బాలరాజు, రమ్య, ఐలయ్య,రాములు, సంఘ స్వామి, రత్నాకర్, కుందే సంపత్, రాయపురం నర్సింహులు, దొంతుల ఎల్లేష్, పల్లె మహేష్, మహమ్మద్, భరత్, టింకు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి కి గాయాలు



హుజూర్ నగర్ క్రైమ్ ,డిసెంబర్ 08 , ప్రభాతవార్త :

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి కి గాయాలు అయిన ఘటన మండలంలోని వేపలసింగారము గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగింది . స్థానికు లు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దాసరి రాజశేఖర్ ఓ ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీ లో పనిచూస్తున్నాడు . విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా వేపలసింగారం గ్రామ శివారులోకి రాగానే హుజూర్ నగర్ వైపు నుంచి వేపలసింగారం గ్రామం వైపు వెలుతున్న ట్రాక్టర్ గోర్రు తగిలి క్రిందపడ్డాడు . ఈ ప్రమాదంలో రాజశేఖర్ కుడి కాలు కి తీవ్రగాయాలు అయ్యాయి . స్థానికులు 108 అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు . ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం ఖమ్మం తరలించారు. హుజూర్ నగర్ - మేళ్లచెరువు రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అదికారులు చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు .

## పోలీసు కవాతు

రాజాపేట డిసెంబర్ 8 ప్రభాతవా



ఈనెల 11వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం రాజాపేట మండల కేంద్రంలో పోలీసు, ప్రత్యేక ఫోర్సు బృందం కవాతు నిర్వహించారు. ఓటర్లలో ఆత్మస్థైర్యం నింపేందుకు నిజాయితీగా స్వచ్ఛందంగా నిర్భయంగా ఓటు వేయాలని యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు కోరారు. ప్రధాన వీధుల గుండా పోలీసు కవాతు జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, స్టేషన్ ఇన్చార్జి ప్రకాష్ తదితరులున్నారు.

## టిఆర్ఎస్ జోరుగా ప్రచారం



రాజాపేట డిసెంబర్ 8 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎర్రగోకుల జస్వంత్ సోమవారం జోరుగా ప్రచారం చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎర్రగోకుల జస్వంత్ ఓటర్లకు తెలిపారు.

## బిజెపి అభ్యర్థికి మద్దతుగా జిల్లా అధ్యక్షుడు ప్రచారం



రాజాపేట డిసెంబర్ 8 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ అభ్యర్థి బలపరిచిన కోయ మధు కు ఓటు వేయాలని కోరుతూ సోమవారం జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామ అభివృద్ధి కోసం మధును గెలిపించాలన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం



తుర్కపల్లి ,డిసెంబర్ 8 ప్రభాతవా ం

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్లో సోమవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో సైబర్ వారధి అనే దీంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలలో ఇటీవల ధోరణిలు, 1930 హెల్ప్ లైన్ యొక్క ప్రాముఖ్యత, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఎస్సై తక్యుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మాదాపూర్ లో ఫ్లాగ్ మార్చ్

తుర్కపల్లి ,డిసెంబర్ 8 ప్రభాతవా ర్త



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో యాదగిరిగుట్ట ఏసీబీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఏఆర్ ప్లాటూన్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్సై తక్కియోద్దీన్, పోలీసులు పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త

## టిఆర్పీ సర్పంచ్ అభ్యర్థికి మల్లన్న మద్దతు



.. ఆలేరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో టిఆర్పీ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాటూరి నవీన్ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ అభ్యర్థి నవీన్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయనను సర్పంచ్గా గెలిపిస్తే ఎమ్మెల్సీ నిధులను అధికంగా కేటాయించి గ్రామ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సామాజిక స్పృహ కలిగిన యువ నాయకుడు మాటూరి నవీన్ విజయం ద్వారా గొలనుకొండ గ్రామం అభివృద్ధి పథంలో మరింత ముందుకు అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, టిఆర్పీ నాయకులు మరియు జమ్మపూరం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరిగుట్ట,డిసెంబర్ 08,ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీ రామలింగేశ్వరుడికి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయంలో ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో కుంకుమార్చన జరిపారు. ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్ఛారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రాజాపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జోరుగా ప్రచారం



రాజాపేట డిసెంబర్ 8 ప్రభాతవా

రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింతల రవీందర్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తాను గెలిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజల ఇబ్బందులను తొలగిస్తానని హామీ ఇచ్చారు

## జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుంది

**తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గంలో 11 14 17 తేదీలలో జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎలక్షన్లలో అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తురని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామేలు అన్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయంగా గెలుస్తుందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన తర్వాత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ అనేక అభివృద్ధి పనులు చేసి పేదల పక్షాన నిలిచిందన్నారు నువ్వు మంత్రిగా ఉన్న కాలంలో కనీసం 108 కూడా సౌకర్యం లేకుండే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 108 సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో వచ్చాయని గుర్తు చేశారు ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి పిఎస్సిఎస్ చైర్మన్ పాలవు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ప్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య మాజీ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆఫీస్ దుప్పెల్లి అబ్బాస్ పత్తేపురం సుధాకర్ తిరుమలి యాదగిరి భాస్కర్ అబ్బాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఓట్ల యుద్ధం

**గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ప్రచారం**

**గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం**

**తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.**

రాష్ట్రంలో జరుగుతున్న తొలివిడత ఎన్నికలను ఈనెల 11న జరుగునున్న మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలతో పల్లెల్లో సందడి నెలకొంది. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ అనుచరులతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థులు తమ విజయం కోసం అభివృద్ధి వాగ్దానాలు చేస్తూనే ఓటర్లు లేవనెత్తిన సమస్యలకు సమా ధానం చెబుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపు కష్టమని, బందుత్వాలు, కులాలు వార్డుల వారిగా ఓటర్లను లెక్కించే పనిలో అభ్యర్థులు నిమగ్న మయ్యారు. అదేవిధంగా వలస వెళ్లిన ఓటర్లను స్వగ్రామానికి రప్పించుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నాచితక గ్రామపంచాయతీలకు 10 లక్షలకు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీతో పాటు ప్రత్యర్థి పార్టీ వ్యూహాలను ఎదుర్కోవడానికి అభ్యర్థులు లెక్కలు వేస్తు ముందు కు సాగుతున్నారు. ముఖ్యంగా రెండు పార్టీల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రధానంగా అధికార పార్టీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ జరగనుంది. ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామపంచాయతీలో ప్రచార పర్వం ప్రారంభమైంది. ఆశావాహులు ఎవరికి వారు ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల గుర్తు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు తీవ్ర ప్రయత్నాలు మొదలయ్యాయి. అభ్యర్థులకు కేటాయించిన గుర్తులతో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారాలను కొనసాగిస్తున్నారు. కనిపించిన ప్రతి ఒక్కరికి గుర్తులు చూపిస్తూ తమకే ఓటు వేయాలని అభ్యర్థులు, నాయకులు ప్రచారం చేస్తున్నారు. పోలింగ్ బూత్ల వారిగా ఓట్లను సామాజిక వర్గాల వారీగా వారి మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు ఓటములపై ప్రభావం చూపే వార్డులపై ప్రత్యేక దృష్టి సారించారు.

## అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు.

**నూతనకల్.. డిసెంబర్ 08 ప్రభాత వార్త.**

.గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,ఎలాంటి అలజడులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలలో ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండాలని కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఎలాంటి అల్లర్లు సృష్టించినా,ఎన్నికల నియమాలని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కవాతులో తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్సై నాగరాజు,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సమయం లేదు మిత్రమా. శరణమా రణమా

**తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త**



రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికలలో 24 గంటలతో ప్రచార సమయం ముగియడంతో గ్రామాలలో సర్పంచ్ పోటీలో నిలబడిన అభ్యర్థులు బిజీబిజీగా ఎవరికి ఈ వారే యమునా తీరే అన్న విధంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న మొదటి విడత ఎన్నికలకు గ్రామాలలో ఇప్పటికే ఎన్నికల వేడితో ప్రతి గ్రామంలో ఎక్కడికి వెళ్లిన ఈ గల్లికి వెళ్లిన రాజకీయ నాయకులు ఓటర్ల సందడితో జనాలు కనపడుతున్నారు ఇప్పటికే రాజకీయ నాయకులు అధికార పక్షం మరియు ప్రతిపక్షం నాయకులలో మా అభ్యర్థి గెలుపు మేమే గెలుపు అనే లక్ష్యంతో ముందుకు పోతున్నారు గత వారం రోజులుగా సాగుతున్న ఈ ఎన్నికల సందడి మరో 24 గంటలలో ముగియడంతో ఎవరికి వారే ప్రచార బిజీలో మునిగిపోయారు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఉదయం సాయంత్రం అనే వ్యత్యాసం లేకుండా బావుల వద్దకు వడ్ల కల్లాల వద్దకు వెళ్లి అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు అదే కాకుండా ఇప్పటికే పట్టణాలకు వలసకు వెళ్లిన ఓటర్ల కాడికి వెళ్లి ప్రచారం చేసి నా గుర్తు ఇది అని చెప్పి గ్రామాలకు చేరుకుని గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు బుధవారం రాత్రి హైదరాబాదులో ఉన్న ఓటర్లను రావడానికి వాళ్లకు ఖర్చులకు ఇచ్చి అక్కడ ఒక మనిషికి అప్పజెప్పుకొని ఎవరికి వారు వచ్చారు అదే క్రమంలో గ్రామాలలో ఎన్నికల వాతావరణం వేడెక్కాయి వార్డు సభ్యుల కానుండి మొదలుకొని ప్రతి ఒక్కరు గ్రామాలలో ప్రచార ఊర్లో ముందుకు సాగుతున్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 08 (ప్రభాత వార్త)**

గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నేపథ్యంలో, మండల పరిధిలో గుర్తించిన 29 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు సోమవారం పరిశీలించారు.ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వేణుమాధవరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఝాన్సీ, అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు, తహసీల్దార్ శ్రీకాంత్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.అధికారులు జాజిరెడ్డిగూడెం, అడివెంల, కుంచమర్తి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ వ్యవస్థ, లైటింగ్, తాగునీటి సదుపాయం, మహిళలు మరియు వృద్ధ ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలింగ్ రోజున ఎలాంటి అపరిస్థితులు తలెత్తకుండా, పోలీసు విభాగం మరియు పోలింగ్ సిబ్బంది సమన్వయం ద్వారా పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నిక శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలియజేశారు.






## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో సోమవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, సోమా సుమన్, వరగాని వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమా ధనుంజయ్, కృష్ణమూర్తి,పబ్బా రామ్మూర్తి, చంద్రశేఖర్, దేవరశెట్టి సోమయ్య, ఇల్లెందుల నవీన్, అంతటి దినేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త;**

సూర్యాపేట: వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని పాస్టర్లు రెవ.డా.సిన్హా, రెవ.డా.ప్రభుదాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల కెనరా బ్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబ్రిక్ స్పా డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ సర్వీసెస్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందించి మరింతగా అభివృద్ధి చెందాలని అన్నారు.అనంతరం ఫ్రాంచైజ్ నిర్వాహకులు గోపికృష్ణ మాట్లాడుతూ ఫ్యాబ్రిక్ స్పా డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ సర్వీసెస్ వివిధ నగరాలలో సేవలందిస్తున్న ప్రముఖ ఫ్యాబ్రిక్ కేర్ సంస్థ అని తెలిపారు.బ్లీచింగ్ అండ్ వైటనింగ్, డ్రై క్లీనింగ్,స్టెయిన్ రిమూవల్, స్టీమ్ ప్రెస్, కార్పెట్ కర్టెన్స్ టాయ్స్ అండ్ బాగ్స్ క్లీనింగ్, శారీ పాలీసింగ్, స్టిచ్చింగ్ అండ్ డార్నింగ్ వంటి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, బిషప్ సల్మాన్ రాజ్, రెవ.డా.శాంసన్ మామిడి, రెవ.సామెల్ కిరణ్, రెవ.అజర్య, రెవ.బాబురావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఊర్మిళ,ఫ్యాబ్రిక్ స్పా సర్వీసెస్ జోనల్ ఇంచార్జ్ మయప్ప, టీమ్ లీడర్ మహేష్, అంబేద్కర్ నగర్ విశ్వాస ప్రార్థన మందిరం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ.

**తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తాటిపాముల, తొండ, వెలిశాల, బండ్లపల్లి, గుండెపూరి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సూర్యాపేట రెవిన్యూ డివిజన్ అధికారి వేణుమాధవ్రావు సోమవారం తహసీల్దార్ హరిప్రసాద్ తో కలసి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు వీరితో సీఐ నాగేశ్వర్రావు, ఎస్సై వెంకటరెడ్డి ఎంజిఓ శాంతయ్యగిరదావర్ లు జోర్జెరెడ్డ్ సుజిత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు జీపీవో లు వున్నారు పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికీ అన్ని సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు



## అధికారం పోయిన బిఆర్ఎస్ కు అహంకారం తగ్గలేదే

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అధికారం పోయిన బిఆర్ఎస్ పార్టీకి అహంకారం తగ్గలేదని మాటలు పట్టుకొని సంఘాలకు ఎరవేసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసం వస్తున్నారని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షత సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు పార్టీ పరమైన ఎన్నికలు కావని, సిద్ధాంతపరమైన ఎన్నికలన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వం అని అన్నారు. మాట తప్పకుండ, మడమ తిప్పకుండ కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని పథకాల్లో స్కాములే అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం 11వ ప్యాకేజీ ద్వారా సిద్దిపేటకు నీళ్ల తీసుకెళ్తే, నేటి వరకు తొమ్మిదో ప్యాకేజీ పనులు పూర్తి చేయని దద్దమ్మ కేటీఆర్ అని మండిపడ్డారు. అవినీతి సొమ్మును మూట కట్టుకొని వస్తున్నారు వాటిని చూసి ఓటర్లు మురిసి



పోవద్దని సూచించారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించి అభ్యర్థుల గెలుపుకు కృషిచేసి విజయం సాధించాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మనం మనము పోటీ చేసుకొని మూడో వ్యక్తి కి లాభం చేకూర్చవద్దని, ఒక్కరే పోటీలో ఉండాలని కోరారు. రెండేళ్ల కాలంలో ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యమాలు చేపట్టి అవినీతి కి తావులేకుండా పారదర్శకంగా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఓట్ల కోసం నోట్ల కట్టలు తీసుకొని బిఆర్ఎస్ నాయకులు సంఘాల వారిని కలుస్తున్నారని వారి మాయ మాటలు విని మోసపోవద్దు అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వర్ల హన్మాండ్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి. పర్శరాములు రాజు గౌడ్, స్వామి, రాంచంద్రం రెడ్డి, నుశ్రత్ లతోపాటు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుల తారుమారు పై ఆరోపణలు అర్ధరహితం

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.


.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థుల గుర్తుల కేటాయింపులో జరిగిన తారుమారుపై చేసిన ఆరోపణలు అర్ధరహితమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్ అన్నారు.గుర్తుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం వల్లే ఈ గందరగోళం నెలకొందని అన్నారు.కొందరు బీఆర్ఎస్ నాయకులు,సర్పంచ్ అభ్యర్థి అంకారపు రవీందర్ చేసిన విమర్శలు సరికాదని అన్నారు.గత ఐదు పర్యాయాలు సర్పంచ్గా పోటీ చేసినప్పుడల్లా ఎలాంటి గుర్తులు కేటాయించబడాయో, ఇప్పుడు కూడా అలాగే కేటాయించారని ఆరోపణలు పూర్తిగా ఆధారరహితం అని అన్నారు.గతంలో టెక్నికల్ సమస్యలు వచ్చినప్పుడు ఇంటి పేరులోని అక్షరాలను బట్టి గుర్తులను కేటాయించడం సాధారణ పద్ధతేనని గుర్తు చేశారు.అధికార దాహానికి తంగళ్ళపల్లి ప్రజలు బలి కావాల్సిన అవసరం లేదు అని విమర్శించారు.కాంగ్రెస్ నాయకుల మీద కేసులు ఉన్నాయని విమర్శించే



వారు ముందుగా తమపై ఉన్న అక్రమ ఇసుక దందా, భూకబ్జాల కేసులను చూసుకోవాలని సవాలు విసిరారు. డబ్బుతో కాదు, ప్రేమతోనే ప్రజల మనసులు గెలుచుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గత పాలకులతో విసిగి వేసారిన తంగళ్ళపల్లి జనం మార్పు కోసం కొత్త సర్పంచ్ను ఎన్నుకునేందుకు ముందుకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈనెల 14న జరగనున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీనియర్ నాయకుడు మోర లక్ష్మీ రాజం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించాలని సూచించారు.అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## మానేరు వాగులో దూకి వ్యక్తి ఆత్మహత్య.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మానేరు వంతెన పై నుండి వాగులో దూకి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మానేరు వంతెన పై ద్విచక్ర వాహనాన్ని నిలిపి వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:


శాంతియుత వాతావరణంలో నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించుకోవాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి కవాత్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కవాతులో సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, స్థానిక ఎస్సై అనిల్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఫ్లాగ్ మార్చ్:

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 8, ప్రభాత వార్త ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి వెంకటాపూర్ గ్రామాలలో సోమవారం ఎస్ఐ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్ గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ కిరణ్ లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాల్య మిత్రుల ఔదార్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కూడెల్లి ప్రవీణ్ చంద్రనీలకు బాల్య మిత్రులు సోమవారము ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యాన్ని చాటారు. ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తున్న వారికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో బాల్యంలో చదువుకున్న ప్రవీణ్ స్నేహితులు వారికి ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందించారు. బాల్యమిత్రులు మహమ్మద్ హమీద్ రూ.10 వేలు, అజ్మీర భాస్కర్ రూ. 5 వేలు సహాయం అందజేశారు. కార్యక్రమంలో ముత్యాల దేవరెడ్డి, ఆశయ గారి చంద్రశేఖర్ గౌడ్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 08,ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ ముక్క గొంతులో ఇరుక్కొని ఆటో డ్రైవర్ మృతి.

.ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 8,ప్రభాతవార్త

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాటి సురేందర్ చికెన్ ముక్క గొంతులో ఇరుక్కొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పాటి సురేందర్ (42) ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఆదివారం కావడంతో ఇంట్లో చికెన్ తెచ్చుకున్నారు. రాత్రి చికెన్ తింటుండగా ముక్క గొంతులో ఇరుక్కొ పోయింది. దమ్ము తీసుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య కవిత కూతుర్లు రుచిత, శిరీష వున్నారు

## క్రీడాకారునికి మాజీ సర్పంచ్ చేయూత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన రామంచ నర్సయ్య వజ్రవ్వ ల కుమారుడు రామంచ



సుశాంత్ అనే క్రికెట్ క్రీడా కారునికి గ్రామ మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ 5వేల ఆర్థిక సాయమందించారు.అండర్ 14 క్రికెట్ రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సుశాంత్ భద్రాచలములోమంచి ప్రతిభకనబరుస్తున్నందున రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాతిరెడ్డి జనార్దన్ రెడ్డి,గొల్లపల్లి మల్లేశం,కరికె విజయ్ తది తరులు పాల్గొన్నారు.

# పోలీసుల చిత్రహింసతోనే రాజేష్ దుర్మరణం

### న్యాయం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేటీఆర్ ను కలుస్తా.

### మంత్రి ఉత్తమ్ స్పందిస్తాడనే నమ్మకం ఉంది...

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**కోదాడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**



కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసలతోనే దుర్మరణం పాలయ్యారని ఆయన మృతికి కారణమైన పోలీసులను అరెస్టు చేసేంతవరకు దశలవారీగా ఉద్యమాలు నిర్వహించి అప్పటికీ న్యాయం జరగకపోతే తమ జాతి హక్కుల పరిరక్షణకు ఉనికిని కాపాడుకునేందుకు ఇక ముఖ్యమంత్రి రేవంత్ తో రాజకీయ యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. సోమవారం స్థానిక వర్తక సంఘం ఆవరణలో ఆయన ఆ సంఘ ముఖ్య నాయకులతో కలిసి రాజేష్ మృతి పై పలు అనుమానాలు లేవనెత్తుతూ విలేకరులతో సుదీర్ఘంగా వివరిస్తూ మాట్లాడారు. రాజకీయ ఒత్తిడియో మరిఏ కారణమో కానీ దోషులను కాపాడుకునేందుకు కుట్ర జరుగుతుందని అదే వారి సామాజిక వర్గం అయితే ఇప్పటికే కేసులు బనాయించేవారని పేర్కొన్నారు. రాజేష్ తల్లితో మరోసారి ఎస్పీకి ఫిర్యాదు చేసి బుధవారం సూర్యాపేట లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి దోషులను శిక్షించకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ ను కలుస్తానని, సిపిఐ సిపిఎం తదితర ప్రధాన పార్టీల నాయకుల ను కలిసి మద్దతు కోరతానన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతి వ్యవహారంపై నవంబర్ ఐదు న తీసుకెళ్లిన రాజేష్ చివరకు శవంగా ఇంటికి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజేష్ మృతికి పోలీసులే కారణమని ఆయన పలు అనుమానాలను లేవనెత్తారు. నవంబర్ 4న కేసు నమోదు చేసి అరెస్టు చేసి జమానత్ పై వదిలివేసి 5న తిరిగి పోలీసులు తీసుకువెళ్లి 10నశవంగా అప్పగించారన్నారు. పోలీస్ స్టేషన్లో భోజనం ఇచ్చేందుకు వెళ్లినప్పుడు కూడా తన కుమారుని చూపించలేదని,ఒక అజ్ఞాత వ్యక్తి వెనుక బైక్ పై తాను పనిచేసే బంకు వద్దకు వెళ్లాడని బైక్ డ్రైవింగ్ చేసే వ్యక్తి ఎవరో ఇప్పటికీ పోలీసుల నిర్ధారించలేదన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలకు బాధ్యుడైన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ కలుస్తానని, దోషులను శిక్షించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు చొరవ చూపుతారనే నమ్మకం ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో భువనగిరి ప్రాంతంలో లాకప్ లో మృతి చెందిన మరియమ్మ విషయమై పిసిసి అధ్యక్షుడిగా ఉత్తంకుమార్ రెడ్డి దుర్ఘటనను ఖండించడంతోపాటు గవర్నర్కు లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రాజేశ మృతి పై వాస్తవాలేంటో పోలీసులు వివరణ ఇవ్వకపోవడం వెనుక మతలబెంటో అర్థం కావడం లేదని .తాము చేసిన తప్పును సరిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయకపోవడం విచారకరమన్నారు. రాజేష్ మృతి పై ఆందోళనలు నిర్వహించకుండా స్థానిక ఎన్నికల పేరుతో జిల్లా ఎస్పీ 30 యాక్ట్ ను అమలుపరుస్తున్నారని, ఈ యాక్టు తెలంగాణ రాష్ట్రంలో ఒక ఈ జిల్లాకే ఎందుకు వర్తింపజేసారో వారికే తెలుసన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాలకు సంబంధించి ఫిర్యాదు చేయగానే ఎలాంటి వివరాలడగ కుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని, సుప్రీంకోర్టు నిబంధన ఇక్కడ పోలీసులకు వర్తించకపోవడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. కోదాడ నుంచి సూర్యాపేట జిల్లా ఇక మిగిలిన ప్రాంతంలో పాటు రాష్ట్రవ్యాప్తంగా తమ జాతి ఉనికిని కాపాడుకునేందుకు.. దోషులకు శిక్ష పడేదాకా కార్యాచరణ రూపకల్పన చేస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, నాయకులు కొండపల్లి ఆంజనేయులు కోటేష్ సత్యరాజు కనకయ్య నాగరాజు శ్రీను సూరి నవీన్ సాయి టిఆర్ఎస్ నాయకులు లలిత చీమ శ్రీనివాస్ సుందర్ బాబు నరసయ్య సామాజిక కార్యకర్త శైలజ లు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో కిష్టాపురం గ్రామంలో ఘర్షణ

**చింతలపాలెం డిసెంబర్ 8 (ప్రభాత వార్త) :**




స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో కిష్టాపురం గ్రామంలో రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ ఘటనపై చింతలపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల వేళ ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా మొత్తం 22 మంది నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించారు. సర్పంచ్ ఎన్నికల నామినేషన్‌ల సమయంలో రెండు వర్గాల మధ్య విభేదాలు తీవ్రరూపం దాల్చి పరస్పరం దాడులు చేసుకున్న నేపథ్యంలో, శాంతి భద్రతల దృష్ట్యా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టింది. రెండు వర్గాల నుండి 11 మంది చొప్పున మొత్తం 22 మందిని హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు ఎదుట సత్ప్రవర్తన బైండోవర్ చేశారు. ఎన్నికల ముగింపు వరకు నిర్దిష్ట ఆంక్షలను పాటిస్తూ శాంతియుతంగా వ్యవహరించాలని ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే 22 మందిని గతంలో మండల తహసీల్దార్ సమక్షంలో కూడా బైండోవర్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు, జరిమానాలకు సిద్ధమని వారు లిఖితపూర్వకంగా అంగీకరించారు. అయినప్పటికీ ఈసారి నామినేషన్‌ల సమయంలో కూడా నిబంధనలు ఉల్లంఘించినట్టు పోలీసులు నిర్ధారించారు. దీంతో గత బైండోవర్ సమయంలో అంగీకరించిన ప్రకారం ఒక్కొక్కరిపై రూ. 2 లక్షల చొప్పున జరిమానా విధించవలసిందిగా చింతలపాలెం సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎన్. సందీప్ రెడ్డి తహసీల్దార్‌కు నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఎన్. సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని. గొడవలు, ఘర్షణలకు పాల్పడినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# శాంతి యుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించికోవాలి

**హుజూర్ నగర్ క్రైమ్ , డిసెంబర్ 08 , ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకోవాలని సి ఐ చరమంద రాజు సూచించారు . సోమవారం లింగగిరి గ్రామములో ని గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు భరోసా కార్యక్రమము లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువకులకు ఎన్నికల నియమా ల అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పనిచేస్తుందని చెప్పారు . గ్రామంలోని ఎవరైనా సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసినా అల్లర్లు, గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బోగస్ ఓటింగ్కు పాల్పడేవారి పై అనుమానం ఉన్న వారిని బైండ్ఓవర్ చేయనున్నట్లు చెప్పారు . మధ్యం, నగదు ఉచితాలు పంపిణి చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే అలాంటి వారిపై 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు .అన్నీ పార్టీల నాయకులు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమ లో హుజూర్ నగర్ ఎస్ ఐ బి . మోహన్ బాబు ,సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీసులు

### మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ నియోజకవర్గంలో పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణ సీఐ ఇతర పోలీసు అధికారుల తో బిఆర్ ఎస్ పార్టీ నాయ కుల వేధింపు, బైండోవర్ల గురించి మాట్లాడిన అనంతరం నిర్వహించిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు చట్టానికి లోబడి న్యాయబద్ధంగా వ్యవహరించాలని అధికార పార్టీ ఏజెంట్లుగా మారొద్దని హితవు పలికారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదనే విషయం గుర్తుంచుకోవాల న్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం అధికార పార్టీ నాయకులు జిల్లాలో పోలీసు వ్యవస్థ తో భయపెట్టి పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమి భయంతో అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష ఇతర పార్టీ నాయ కులను భయపెట్టి ఎలాగై నా గెలవాలని అక్రమ పద్ధ తులకు పాల్పడుతున్నా రని అన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఇది అధికారులు గుర్తుంచు కోవాలని తెలియజేశారు. ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర రావు,మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కే ఎల్ ఎన్ రెడ్డి, బెల్లంకొండ అమర్, పచ్చిపాల ఉపేందర్, రహీమా బేగం పారేపల్లి నరసింహారావు రాగి రాజ శేఖర్, కస్తాల రామ కృష్ణ, మెరిగ గురవయ్య తది తరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 8, ప్రభాత వార్త:**

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నశించాలని పలువురు రైతు సంఘాల నాయకులు అన్నారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విత్తన బిల్లు నూతన ముసాయిదా 2025 పత్రాలను దగ్ధం చేసి అనంతరం మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన వి ద్యుత్ బిల్లు, విత్తన బిల్లుల ను ఉపసంహరించుకోవాలని కోరా రు. ఫెడరల్ వ్యవస్థకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలు కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా రైతులను నాశనం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా తీసు కొచ్చే చట్టాల వల్ల ఆత్మహత్యల కు పాల్పడే పరిస్థితి నెలకొంద న్నారు. వ్యవసాయాన్ని రాష్ట్ర పరిధికి ఉంచకుండా కేంద్రం అక్రమమైన చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించటం సిగ్గుచేటు అన్నారు. వెంటనే కేంద్రం పునర్ ఆలోచన చేసి రైతు వ్యతిరేక నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కో రారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు సంఘం కంబాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పల్లె వెంకట్ రెడ్డి, కౌలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూ ర్యనారాయణ, నాయకులు ఎల్లావుల రాములు, దుగ్గి బ్ర హ్మం, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, పోసన బోయిన హుస్సేన్, జక్కుల రమేష్ పాశం వెంకటనారాయణ, రేపు ఆకుల మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,




సుందరి పద్మ, కారింగుల లింగయ్య, తుమ్మ కొమ్మ యోనా, రమణ, శివ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార యుద్ధం



జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 08 (ప్రభాత వార్త )

గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత ప్రచార పర్వం ఇంకా 24 గంటల్లో ముగియనున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.గ్రామ వీధులన్నీ జెండాలు, అజెండాలు, హామీలతో కళకళలాడుతుండగా, అభ్యర్థులు అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, నీటి సమస్యలు, కాల్వలు, రహదారులు, పింఛన్లు, రైతు సంక్షేమం వంటి అంశాలను ఓటర్ల ముందుకు తీసుకువస్తున్నారు.

**పార్టీలకన్నా వ్యక్తిగత వైఖరులే ఎక్కువ**

ఇక సిద్ధాంత పరంగా భిన్నమైన జాతీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా స్థానిక సమీకరణల దృష్ట్యా ఒకరికొకరు మద్దతు ప్రకటించుకుంటూ, ఓటు అడగడం రాజకీయ వేదికపై ఆసక్తికర చర్చనీయాంశమైంది.కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీకి చెందిన వార్డ్ అభ్యర్థుల మధ్యే విభేదాలు తీవ్రరూపం దాల్చాయి."నా పదవి కోసం నేను చూసుకుంటా.. మీకు ఓటు తెచ్చినా నాకు లాభమేంటి?" అంటూ అంతర్గత అసంతృప్తి బయటపడుతున్నట్లు తెలుస్తోంది. ఉప సర్పంచ్ స్థానంపై అభ్యర్థుల వ్యూహాలు, అంతర్గత ఒప్పందాలు ఓటర్లను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.

**కులాలు, డబ్బు, ప్రభావం మూడు ప్రధాన శక్తులుకులు**

సమీకరణాలు, ఆర్థిక బలం, కుటుంబ ప్రభావం, ప్రభావశీల నాయకుల జోక్యం, సైలెంట్ ఓటింగ్ ధోరణి !! ఇవన్నీ ఈ ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగడంతో ఓటింగ్ గణాంకాలు అంచనాలను తలకిందులు చేసే అవకాశముంది. క్రాస్ ఓటింగ్ వల్ల ఎవరికీ లాభం, ఎవరికీ నష్టం అనే గందరగోళం అభ్యర్థుల్లో నెలకొంది.

**పైకి ధైర్యం.. లోపల ఆందోళనమేమే గెలుస్తాం"**

అని బహిరంగంగా చెప్పుకుంటున్న చాలామంది అభ్యర్థులు, లోపల మాత్రం సమీకరణలు మారుతాయేమో అనే ఆందోళనలో మునిగిపోయారు.మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియనున్న క్రమంలో, అభ్యర్థులంతా చివరి రోజు బలం ప్రదర్శన, హౌస్ టు హౌస్ ప్రచారం, వాహన ర్యాలీలు, ప్రభావశీలుల సమావేశాలతో ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.ఫలితాలు ఏ దిశగా మలుపు తిరుగుతాయో.. గ్రామాల్లో రాజకీయ రంగం ఉత్కంఠతో ఎదురుచూస్తోంది.

# నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి పని చేసే నాయకులకు ఓటు వేయాలని, నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకొస్తూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సమస్యలు నిర్వీర్యం కాకుండా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 16 గ్రామ పంచాయతీలలో సర్పంచులకు, 150 పైగా వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో 10 వార్డులు సిపిఎం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. ఎక్కువ చోట్ల ఒంటరిగానే పోటీ చేస్తున్నామని కొన్ని చోట్ల పొత్తులు పెట్టుకున్నామని



తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, దయానంద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 73 మంది బైండోవర్

మోతె.. డిసెంబర్ 8 ప్రభాత వార్త.

.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం మండలంలో పోలీసు విభాగం చర్యలు ముమ్మరం చేసింది. సోమవారం మోతె తహశీల్దార్ ఎదుట ఆరు గ్రామాలకు చెందిన 73 మందిని బైండోవర్ చేసినట్టు స్థానిక ఎస్ఐ టి.అజయ్‌కుమార్ తెలిపారు.రాఘవపురం, రాఘవపురం ఎక్స్ రోడ్, కొత్తగూడెం, తుమ్మలపల్లి, అప్పన్నగూడెం, నామవరం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం పార్టీల ముఖ్య నాయకులు, అలాగే సర్పంచులు, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్ దాఖలు చేసిన వారిని రూ.2 లక్షల పూచీకత్తుతో బైండ్ ఓవర్ చేసినట్టు తెలిపారు.బైండోవర్ అయిన వారిపై ఏవైనా క్రిమినల్ కేసులు నమోదైతే రూ.2 లక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 170 మందికి పైగా వ్యక్తులను బైండోవర్ చేసినట్లు కూడా ఎస్ఐ అజయ్‌కుమార్ తెలిపారు.

# బాలల సంరక్షణ సామాజిక బాధ్యత

మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



బాలల సంరక్షణ సామాజిక బాధ్యత అని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పట్టణ స్థాయి బాలల పరిరక్షణ సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో బాలల పైన జరుగుతున్నటువంటి అకృత్యాలు ఆరు రకాలుగా ఉన్నాయని అన్నారు. ప్రధానంగా బాల్య వివాహాలు, ఆడ పిల్లల అమ్మకం, అనదికారిక దత్తత జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కొందరు ఆనాధలు సంరక్షణ పర్యవేక్షణ కొరవడి గంజాయి , సిగరెట్, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. వీటి నియంత్రణకు బాలల సంరక్షణ అందరి బాధ్యత గా భావించాలని, మున్సిపాలిటీ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు చైర్మన్లుగా వ్యవహరించాలని కోరారు. పిల్లల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో సీ డబ్ల్యు సీ చైర్మన్ చింతా కృష్ణ, డీసీపీవో గణేష్, మిర్యాలగూడ సీడీపీఓ ఆర్.మమత, ఎల్సీపీవో వెంకన్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దారం మల్లేష్ యాదవ్, మెప్మా టిఎంసి బక్కయ్య, సీఓ శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, సతీష్ వార్డ్ ఆఫీసర్లు,రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పై అవగాహన కల్పించేందుకే శిక్షణ



మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయడంలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం అని, ఎన్నికల విధులపై పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకే శిక్షణ కల్పిస్తున్నట్లు మిర్యాలగూడ సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. సోమవారం మిర్యాలగూడలోని రైతు వేదిక నందు ఆర్ వో లకు ఏర్పాటు చేసిన శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు నిబంధనలపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్ ఎన్నికల నియమావళి, ఆదర్శ ప్రవర్తన నియమావళి, పోటీ చేసే అభ్యర్థుల లెక్కలు, వారి ప్రచార కార్యక్రమాల పరిశీలన తీరును వివరించారు. అదేవిధంగా ఫారం 25 (బాలట్ పేపర్ అకౌంట్) పిఓ డైరీ, పి ఓ డిక్లరేషన్ లను పూరించడం, కౌంటింగ్ ప్రక్రియతో పాటుగా గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రం (ఫామ్ 29 ) జారీ గురించి అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ ల వినియోగం, సీల్ చేసే పద్ధతి ని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సైదిరెడ్డి, ఎంపీ వో మాతంగి రమేష్, మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ ఫిరోజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు,
కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు,
ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364